జాతీయ తెలుగు దినపత్రిక
RNI - TGTEL/25/A0348

# సందేశం టైమ్స్

నిజం దాగదు – వార్త ఆగదు

తెలుగు పత్రికా రంగంలో నూతనంగా అడుగుపెట్టి విశేష ప్రజాదరణతో ముందుకు సాగుతున్న మన 'సందేశం టైమ్స్' తెలుగు దిన పత్రికలో పని చేయుటకు రాష్ట్ర స్థాయి, జిల్లా స్థాయి స్టాఫ్ రిపోర్టర్స్ కావలెను. అలానే మండల స్థాయి రిపోర్టర్స్ కావలెను.కొత్త వారికీ అవకాశం కలదు

ఎడిటర్ : 90520 45435

PUBLISHED: TG & AP సంపుటి : 1 సంచిక: 89 శనివారం 23 ఆగస్టు - 2025 పేజీలు : 8 వెల 2 /-

Published from :Adilabad, Bhadradri Kothagudem, Hanumakonda, Hyderabad, Jagtial, Jangaon, Jayashankar Bhupalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahbubnagar, Mancherial, Medak, Medchal-Malkajgiri, Mulugu, Nagarkurnool, Nalgonda, Narayanpet, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Ranga Reddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal, and Yadadri Bhuvanagiri.

## 50 గంటల అరెస్టుతో ఉద్యోగిని సస్పెండ్ చేస్తుంటే
## పీఎంలకు ఎందుకు వర్తించదు?




న్యూఢిల్లీ: ఆగస్ట్ 22(సందేశం టైమ్స్) : తీవ్రమైన నేరారోపణలతో అరెస్టయి వరుసగా 30 రోజుల పాటు నిర్బంధంలో ఉంటే ప్రధానమంత్రి, ముఖ్యమంత్రి, కేంద్ర మంతులను పదవి నుంచి తొలగించేందుకు వీలు కల్పించే బిల్లును కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా ఇటీవల లోక్‌సభలో ప్రవేశపెట్టారు. ఈ బిల్లును ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తాజాగా సమర్థించారు. 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే ఒక ప్రభుత్వ ఉద్యోగి సస్పెన్షన్‌కు గురవుతాడని, అలాంటప్పుడు ఒక ప్రధాని, ముఖ్యమంత్రి లేదా మంత్రులకు ఈ నిబంధన ఎందుకు వర్తించదని ప్రశ్నించారు. బిహార్‌లోని గయాజిలో శుక్రవారంనాడు జరిగిన ర్యాలీలో ప్రధాని మాట్లాడుతూ, ప్రభుత్వ ఉద్యోగి 50 గంటలు జైలు శిక్ష అనుభవిస్తే అతను డ్రైవర్ అయినా, క్లర్క్ అయినా, ప్యూన్ అయినా ఉద్యోగం నుంచి సస్పెండ్ అవుతాడని చెప్పారు. కానీ సీఎం, మంత్రి, చివరకు పీఎం మాత్రం జైలుకు వెళ్లినా పదవిని ఎంజాయ్ చేస్తున్నారని అన్నారు. ఎన్డీయే ప్రభుత్వం అవినీతికి వ్యతిరేకంగా చట్టం తెచ్చిందని, ప్రధానమంత్రి కూడా ఆ పరిధిలోకి వస్తారని చెప్పారు.

## కేంద్రం సహాయానికి దారేదీ?



హైదరాబాద్, ఆగస్టు 22 (సందేశం టైమ్స్) : కేంద్ర జల వనరుల సంఘం (సీడబ్ల్యూసీ) నుంచి ప్రాజెక్టులకు కీలక అనుమతులు సాధించినప్పటికీ వాటికి కేంద్ర సహాయం కోరే దిశగా అధికారుల అడుగులు పడటం లేదు. రాష్ట్రంలో సీతారామ ఎత్తిపోతల పథకం/ సీతమ్మసాగర్ బహుళార్థ సాధక ప్రాజెక్టుతో పాటు చనాకా కొరాటా, మొడికుంటవాగు, చిన్నకాళేశ్వరం (ముక్తేశ్వర్) ప్రాజెక్టులకు కీలకమైన సాంకేతిక సలహా మండలి (టీఏసీ) అనుమతులు లభించాయి. దాంతో ఈ ప్రాజెక్టులకు ప్రధానమంత్రి కృషి సించాయ్ యోజన (పీఎంకేఎస్‌వై–ఏఐబీపీ) కింద సహాయం కోరాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అధికారులను ఆదేశించారు. ఏ ప్రాజెక్టుకు కేంద్ర సహాయం పొందాలన్నా విధిగా సీడబ్ల్యూసీ నుంచి ఇన్వెస్టమెంట్ క్లియరెన్స్ తీసుకోవాలి. ఇది లేకపోతే కేంద్రం ఒక్క పైసా కూడా ఇవ్వదు. చనాకా కొరాటా కింద రూ.173 కోట్లు, మొడికుంటవాగు కోసం రూ.463 కోట్లు, చిన్నకాళేశ్వరం(ముక్తేశ్వర్) ఎత్తిపోతల పథకానికి రూ.233 కోట్లు కలిపి మొత్తం రూ.869 కోట్లు కోరుతూ కేంద్రానికి ప్రతిపాదనలు పంపించాలని తొలుత నిర్ణయించారు. ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చినా అధికారులు మాత్రం ఇప్పటి వరకు ఇన్వెస్టమెంట్ క్లియరెన్స్ కోసం కసరత్తు చేపట్టలేదు. ఏఐబీపీ కింద కేంద్రం 60 శాతం నిధులు సమకూరిస్తే రాష్ట్రం 40 శాతం భరించాల్సి ఉంటుంది.

## సాస్కి కింద అదనంగా ఐదు వేల కోట్లు ఇవ్వండి: ఢిల్లీలో చంద్రబాబు



అమరావతి,ఆగస్ట్ 22(సందేశం టైమ్స్) : ఢిల్లీ వెళ్లిన ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఇవాళ (శుక్రవారం) కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌ను కలిశారు. రాష్ట్రంలో చేపట్టే పలు అభివృద్ధి కార్యక్రమాలకు ఆర్థిక సహాయం అందించవలసిందిగా కేంద్ర ఆర్థికమంత్రిని ముఖ్యమంత్రి కోరారు. ఆంధ్రప్రదేశ్‌కు ఇప్పటివరకు ప్రత్యేక మూలధన పెట్టుబడి సహాయం పథకం కింద రూ. 2,010 కోట్లు లభించాయని తెలిపారు. రాష్ట్రంలో పెండింగ్‌లో ఉన్న మూలధన ప్రాజెక్టుల కోసం అదనంగా రూ. 5,000 కోట్లు కేటాయించాలని ముఖ్యమంత్రి, కేంద్ర ఆర్థిక మంత్రికి వినతి పత్రం సమర్పించారు. అలాగే 2024–25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సింగిల్ నోడల్ ఏజెన్సీ ప్రోత్సాహక పథకం మార్గదర్శకాల ప్రకారం రూ. 250 కోట్ల విడుదలకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై తగు ఉత్తర్వులు ఇవ్వాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. తూర్పు ప్రాంత రాష్ట్రాల సమగ్రాభివృద్ధి కోసం కేంద్రం ప్రకటించిన పూర్వోదయ పథకాన్ని స్వాగతిస్తున్నామని చెప్పిన ముఖ్యమంత్రి..ఈ పథకం ద్వారా ఆంధ్రప్రదేశ్ ప్రయోజనం పొందగలదని తెలిపారు. దీని విధివిధానాలు రూపొందించి త్వరగా ఈ పథకాన్ని అమల్లో తేవాలని ముఖ్యమంత్రి కోరారు.

## కాళేశ్వరంపై
## అసెంబ్లీలోనే తేల్చుకుందాం!

**'నివేదిక'పై హైకోర్టు తీర్పుతో బీఆర్ఎస్ నిర్ణయం**

**ఫాంహౌసలో కేసీఆర్‌తో కేటీఆర్, హరీశ్, ప్రశాంత్‌రెడ్డి సమావేశం**



హైదరాబాద్/గజ్వేల్ /మర్కుక్, ఆగస్టు 22 (సందేశం టైమ్స్) : కాళేశ్వరంపై నిజానిజాలను అసెంబ్లీ వేదికగానే తేల్చుకోవాలని బీఆర్ఎస్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. కాళేశ్వరంపై పీసీ ఘోష్ కమిషన్ నివేదిక ఏకపక్షంగా ఉందని, దాన్ని రద్దు చేయాలని కోరుతూ కేసీఆర్, హరీశ్‌రావు పిటిషన్ దాఖలు చేయగా, మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని హైకోర్టు స్పష్టం చేసింది. విచారణను ఐదు వారాల పాటు వాయిదా వేసింది. ఈ నేపథ్యంలో శుక్రవారం ఎర్రవల్లిలోని ఫాంహౌసలో కేసీఆర్‌తో ముఖ్య నేతలు కేటీఆర్, హరీశ్‌రావు, ప్రశాంత్‌రెడ్డి, వినోద్‌కుమార్, దామోదర్‌రావు సమావేశమయ్యారు. విచారణలో కోర్టు అడిగిన ప్రశ్నలు, ప్రభుత్వం తరఫు న్యాయవాది ఇచ్చిన సమాధానాలు.. తదుపరి ఏం చేయాలన్న దానిపై అధినేతతో చర్చించారు.అసెంబ్లీ సమావేశాలు ఎప్పుడు నిర్వహిస్తారు? అందులో ఏమేం చర్చిస్తారు? అనే దాన్ని బట్టి ఎలా ముందుకు వెళ్లాలన్న దానిపై న్యాయనిపుణుల సలహా తీసుకుందామని గులాబీ బాస్ చెప్పినట్లు తెలిసింది. కాళేశ్వరంపై నిజానిజాలను అసెంబ్లీ వేదికగా ప్రజల ముందుకు తీసుకెళ్దామని, ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గకూడదని సూచించినట్లు సమాచారం. కాళేశ్వరం విషయంలో బీఆర్ఎసను బద్నాం చేసేందుకు కాంగ్రెస్ సర్కారు పూనుకుందన్న విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పినట్లు తెలిసింది. కాగా, ఎర్రవెల్లి ఫాంహౌసలో ఉన్న కేసీఆర్ మరో సారి స్వల్ప అస్వస్థతకు గురి కాగా, ప్రత్యేక వైద్యుల బృందం ఆయనకు చికిత్స అందిస్తున్నట్లు తెలుస్తోంది.

## చోరీ కోసం వచ్చి..
## పట్టుబడొద్దని చంపేసి!

**కూకట్‌పల్లిలో బాలికను హత్య చేసింది.. పక్క అపార్ట్‌మెంట్‌లోని బాలుడే**

**ఇంట్లో ఎవరూ లేరనే అంచనాతో చోరీకి ప్లాన్..**

**గుర్తించి అడ్డుకున్న సహస్ర**

**అందరికీ చెప్తుందేమోనన్న భయంతో కత్తితో పొడిచి పరారైన బాలుడు**

**అదుపులోకి తీసుకుని పోలీసులు ప్రశ్నించడంతో అంగీకారం!**

**తాగుబోతు తండ్రి, ఆర్థిక ఇబ్బందులతో చోరీకి యత్నించిన నిందితుడు**

హైదరాబాద్ సిటీ/కేపీహెచ్‌బీ కాలనీ, ఆగస్టు 22 (సందేశం టైమ్స్) హైదరాబాద్‌లోని కూకట్‌పల్లిలో ఆరో తరగతి బాలిక సహస్ర (12) దారుణ హత్య మిస్టరీ వీడింది. పక్కన ఉన్న అపార్ట్‌మెంట్‌లోని పదో తరగతి బాలుడే ఆమెను హత్య చేసినట్టు తేలింది. చోరీ కోసం ఇంట్లోకి చొరబడిన ఆ బాలుడిని సహస్ర గుర్తించి అడ్డుకోవడంతో.. విషయం ఎక్కడ బయటపడుతుందోనని ఆమెను చంపేసినట్టు తెలిసింది. ఎలాంటి సాంకేతిక ఆధారాలూ లభించక తలపట్టుకున్న పోలీసులు.. పక్కన ఉన్న అపార్ట్‌మెంట్‌లోని ఓ వ్యక్తి మామూలుగా చెప్పిన ఒక అంశం ఆధారంగా పరిశీలన జరిపి హత్య మిస్టరీని ఛేదించారు.

## ఐదుగురు ఎమ్మెల్యేలకు
## స్పీకర్ నోటీసులు!



హైదరాబాద్, ఆగస్టు 22 (సందేశం టైమ్స్) : అసెంబ్లీ ఎన్నికల్లో తమ పార్టీ టికెట్‌పై గెలిచి కాంగ్రెసలో చేరిన పది మంది ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేయాలంటూ బీఆర్ఎస్ ఇచ్చిన ఫిర్యాదుల పరిష్కారానికి స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ ఉపక్రమించారు. బీఆర్ఎస్ ఫిర్యాదు దృష్ట్యా విచారణకు హాజరై, వివరణ ఇవ్వాలని ఐదుగురు ఎమ్మెల్యేలకు ఆయన నోటీసులు జారీ చేసినట్లు తెలిసింది. మిగిలిన ఐదుగురు ఎమ్మెల్యేలకూ స్పీకర్ కార్యాలయం నోటీసులను సిద్ధం చేస్తుండగా, వారికీ త్వరలోనే జారీ చేయనున్నట్లు సమాచారం. ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, పోచారం శ్రీనివాస్‌రెడ్డి, అరికెపూడి గాంధీ, తెల్లం వెంకట్రావు, సంజయ్‌కుమార్, కాలె యాదయ్య, ప్రకాశ్‌గౌడ్, కృష్ణమోహన్‌రెడ్డి, మహిపాల్‌రెడ్డిపై స్పీకర్‌కు బీఆర్ఎస్ ఫిర్యాదు చేసిన విషయం తెలిసిందే. అయితే, ఫిరాయింపు ఎమ్మెల్యేలపై నిర్ణయం తీసుకోవడంలో జాప్యం చేస్తున్నారంటూ దాఖలైన పిటిషన్‌పై విచారణ జరిపిన సుప్రీంకోర్టు.. మూడు నెలల్లోగా స్పీకర్ నిర్ణయం తీసుకోవాలంటూ జూలై 25న తీర్పు ఇచ్చింది. ఈ నేపథ్యంలో న్యాయ నిపుణులతో స్పీకర్ ప్రసాద్‌కుమార్, శాసనసభావ్యవహారాల మంత్రి శ్రీధర్‌బాబు చర్చలు జరిపారు. ఫిరాయింపుల నిరోధక చట్టం ప్రకారం ఎమ్మెల్యేలపై నిర్ణయం.. పూర్తిగా స్పీకర్ పరిధిలోనిదేనని అసెంబ్లీ వర్గాలు చెబుతున్నాయి.

## ప్రపంచానికే తలమానికంగా మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ

హైదరాబాద్, ఆగస్టు 22(సందేశం టైమ్స్): రాష్ట్రంలోని మనోహ్మన్ సింగ్ ఎర్త్ సైన్సెస్ యూనివర్సిటీ ప్రపంచానికే తలమానికంగా నిలిచేలా ఆకర్షణీయమైన డిజైన్‌లో నిర్మించాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. కొత్తగూడెంలో నిర్మించ తలపెట్టిన ఈ యూనివర్సిటీ నిర్మాణానికి సంబంధించి ఆర్కిటెక్ట్ ఉష రూపొందించిన ప్లాన్‌ను వర్సిటీ వీసీ యోగితా రాణాతో కలిసి మంత్రి తుమ్మల సచివాలయంలో శుక్రవారం పరిశీలించారు.

ఈ సందర్భంగా తుమ్మల మాట్లాడుతూ.. 300 ఎకరాల్లో చేపట్టబోయే వర్సిటీ నిర్మాణంలో నాణ్యత, ప్రమాణాల్లో రాజీ ఉండకూడదని, ఆధునిక వసతులు, మౌలిక సదుపాయాలు ఉండేలా నిర్మాణం జరగాలని స్పష్టం చేశారు. ఆర్కిటెక్ట్ రూపొందించిన డిజైన్లను ముఖ్యమంత్రికి చూపించి ఆమోదం పొందాలని సూచించారు. ఆ వెంటనే ప్రారంభోత్సవానికి ఏర్పాట్లు చేసుకోవాలని చెప్పారు. మూడేళ్లలో యూనివర్సిటీ పనులు పూర్తవ్వాలని అధికారులకు మంత్రి తుమ్మల స్పష్టం చేశారు.

# రైతులకు భారీగా పత్తి పంట నష్టం



సందేశం టైమ్స్:పుల్కల్ మండల్ ప్రతినిధి 22ఆగస్టు సంగారెడ్డి జిల్లా పుల్కల్ మండలం పరిధిలోని వివిధ గ్రామంలో గత 15-20 రోజుల నుండి కురిసిన భారీ వర్షానికి రైతులకు భారీ పంట నష్టం కలిగింది. భారీ వర్ధ నీటికి పత్తి పంట వ్యవసాయ దారులు భారీగా నష్టపోయారు. కొని చోట్ల చెరువులు, కుంటలు భారీ వర్ధంటికి తెగి వరి నీట మునిగి పోయాయి. రైతన్న లు ఆదిక వడ్డీ రేటుకు అప్పులు చేసి పంటలు వేస్తే అది కాస్త భారీ వర్షానికి నీటమునిగాయి.భారీగా పత్తి పంట రైతులకు నష్టం కలిగి పత్తి పంట రైతులు బికు బీకుమంటూ ఏడుస్తునారు.

# టేక్మల్ ప్రధాన రోడ్ల నిర్మాణ పనులు మంజూరు



సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి (ఆగస్టు 22) :

రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు శ్రీ దామోదర్ రాజనర్సింహ గారి కృషి తో టేక్మల్ మండలంలోని ప్రధాన రోడ్లు అయిన

1.చింతకుంట నుండి కొత్తపల్లి - 5కోట్లు

2.ధనూర నుండి టేక్మల్ చౌరస్తా -3కోట్లు

3.నార్సింగి నుండి శంకరంపేట్ -12కోట్లు

వ్యయం తో అభివృద్ధి పనులను మంజూరు చేయించడం జరిగిందని మండల కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మ రమేష్ తెలిపారు. గత ఎన్నికల్లో రోడ్డు నిర్మాణానికి మాట ఇచ్చి మాట నిలబెట్టుకున్న నాయకులు దామోదర్ రాజనర్సింహ అని మండలంలో ఇంకా ఎన్నో అభివృద్ధి పనులు జరుగుతాయని అన్నారు. ఇట్టి పనులను త్వరలో మంత్రి దామోదర్ గారిచే శంకుస్థాపన కార్యక్రమం చేపట్టి పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడతారని తెలిపారు.

# మేడికుందలో ఉపాది పనుల జాతర సమావేశం...



సందేశం టైమ్స్ సంగారెడ్డి టౌన్ ప్రతినిధి ( ఆగస్టు 22): అందోల్ నియోజకవర్గంలో వట్పల్లి మండల పరిధిలోని మేడికుంద గ్రామ పంచాయతి కార్యాలయంలో సెక్రెటరీ శ్రీ చరణ్ రాజ్ , ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీ సంగమేశ్వర్ ఆధ్వర్యంలో అభివృద్ధి పనులలో భాగంగా గ్రామ పంచాయితీ యందు గ్రామ సమావేశం జరిగింది. గ్రామానికి సంబందించిన పనుల మినిట్స్ చదివి వినిపించారు. తదనంతరం పండ్ల మొక్కల పంపిణి , ఇంకుడు గుంతల భూమి పూజ ( మార్కౌట్ ) చేయడం జరిగింది. గ్రామ ముఖ్య నాయకులు , యువకులు, ఉపాది హామీ వ్యక్తులు తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతపై తార్నాక రైల్వే డిగ్రీ కళాశాల విద్యార్థులకు అవగాహన.



## ట్రాఫిక్ నియమాలను పాటించాలి: బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్.

సందేశం టైమ్స్: సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి హైదరాబాద్ కమీషనర్ సి.వి. ఆనంద్, ట్రాఫిక్ జాయింట్ సి.పి. జోయల్ డేవిస్, ఇతర ఉన్నత అధికారులు ఆదేశాల మేరకు శుక్రవారం బేగంపేట టిటిఐ ఇన్స్పెక్టర్ నాగుల అశోక్ తార్నాకలోని రైల్వే డిగ్రీ కళాశాల విద్యార్థులకు రోడ్డు ప్రమాదాలు నివారణ అనే అంశంపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా టిటిఐ బేగంపేట నాగుల అశోక్ మాట్లాడుతూ రోడ్లు దాటేటప్పుడు జీబ్రా క్రాసింగ్‌లు లేదా ఫుట్ ఓవర్ బ్రిడ్జిలను ఉపయోగించే విద్యార్థుల గురించి మాట్లాడటం, రోడ్డు దాటేటప్పుడు ఎల్లప్పుడూ తల్లిదండ్రులు లేదా ఇతర పెద్దల సహాయం తీసుకోవాలి

రోడ్లపై ఆడకూడదు, నడవడానికి ఎల్లప్పుడూ ఫుట్‌పాత్‌ను ఉపయోగిస్తారని పేర్కొన్నారు. ఫుట్‌పాత్‌పై నడుస్తున్నప్పుడు వ్యతిరేక దిశలో నడవాలన్నారు. పిల్లలు మీ తల్లిదండ్రులకు ఇతర పెద్దలకు ఎల్లప్పుడూ ట్రాఫిక్ నియమాలను పాటించాలని చెప్పాలని చూసించారు.బస్సు, ఆటో, కారు ఎక్కేటప్పుడు ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలన్నారు. మీరు బాగా చదువుకుని నీ తల్లిదండ్రులను గర్వపడేలా అందరు ఉండాలి అని మరియు రహదారులపై ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ మరియు సురక్షితంగా ఉండండి చెప్పారు. ఈ కార్యక్రమం లో ఓయూ సబ్ ఇన్స్పెక్ట ర్ శరత్ చంద్ర, ప్రిన్సిపాల్ డా.సుశీల్,తుకారం, అంబెద్కర్,డా.సోపన్ కాశినాథ్, జమ్ షడ్ చౌదరి, సుమారుగా 300 విద్యాతులు మరియు బేగంపేట టిటిఐ సిబ్బంది సాయి,ప్రొ. కృష్ణ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు మంజూరు ప్రొసీడింగ్ పత్రం అందజేత

# చెన్నూర్ మున్సిపల్ కమీషనర్ మురళి కృష్ణ



మంచిర్యాల జిల్లా చెన్నూర్ పురపాలక పట్టణం లోని 11,వ వార్డు కుమ్మరి బొగుడ వీధిలో సర్వర్ ఉన్నిసా బేగం కు చెందిన ఇంటి నెంబర్ 27-125 గల ఈ ఇల్లు గత 2024 సంవత్సరం ఆగస్ట్ మరియు సెప్టెంబర్ నెలలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కుర్శిన భారీ వర్షాలకు నివసించుటకు యోగ్యం లేకుండా ఇల్లు మొత్తం కూలిపోయింది. ఇక గత్యంతరం లేక అద్దె, కిరాయి ఇంట్లో ఉంటున్న ఈమె ఇల్లు కూలిపోయిన విషయం పలుమార్లు ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లగా ప్రభుత్వ ఆదేశాల మేరకు అధికారులు పలుమార్లు కూలిపోయిన ఇంటిని సందర్శించి క్షేత్రస్థాయిలో పరిశీలించి కూలిపోయిన ఇంటికి గుర్తించి నివేదికను ప్రభుత్వానికి నివేదించారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం గుర్తించి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వానికి మరియు కార్మిక , మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకట్ స్వామికి మరియు జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ గారికి కృతజ్ఞతలు తెలిపింది. ఈ కార్యక్రమంలో 11,వ వార్డు అధికారి ఆర్. మల్లక్క మరియు చెన్నూర్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు చెన్న సూర్య నారాయణ పాల్గొన్నారు.

# 34.50 లక్షల నిధులతో మునిపల్లిలోని సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహం భవన మరమ్మత్తు పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి దామోదర్





సందేశం టైమ్స్ న్యూస్ నారాయణఖేడ్ ప్రతినిధి ఆగష్టు 22: అందోల్ నియోజకవర్గం, మునిపల్లిలో 34.50 లక్షల నిధులతో మునిపల్లిలోని సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహం భవన మరమ్మత్తు పనులకు రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి వర్యులు దామోదర్ రాజనరసింహ గనేడు శంకుస్థాపన చేసారు.విద్యార్థులు చదువు బాగా చదివి ఉన్నత స్థాయి లో ఉండాలని పలు సూచనలు ఇచ్చారు .

# మండల స్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశం



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 22ఆగస్ట సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం మండల విద్యాశాఖాధికారి కార్యాలయంలో శుక్రవారం 69వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సందర్భంగా మానూర్ మండల స్థాయి క్రీడా నిర్వహణ సన్నద్ధం కొరకు మండల విద్యాశాఖాధికారి రాజశేఖర్ షేట్కార్ ఆధ్వర్యంలో మండల స్థాయి వ్యాయామ ఉపాధ్యాయుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలలకు చెందిన %ాణ్ాజు%, పాఠశాల ప్రధానోపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# బోరంచ గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా ఎమ్ శివకుమార్ స్వామి



సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి 22ఆగస్టు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నూతన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా ఎమ్ శివకుమార్ స్వామి నియమిస్తూ పాఠశాల ఉత్తర్వులు జారీ చేసింది.నారాయణఖేడ్ మండల పరిధిలోని సంజీవరావు పేట్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్కూల్ అసిస్టెంట్ హిందీ ఉపాధ్యాయులు గా విధులు నిర్వహిస్తున్న ఎమ్ శివకుమార్ స్వామి గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా పదోన్నతి పొందారు.అనంతరం బోరంచ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నూతన గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుడిగా బాధ్యతలు చేపట్టారు.అనంతరం పాఠశాల ఉపాధ్యాయులు బృందం శాలువాతో సన్మానించి ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం పాఠశాల గెజిటెడ్ ఎమ్ శివకుమార్ స్వామి మాట్లాడుతూ... పాఠశాల అభివృద్ధికి తనవంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.

# ఎమ్మెల్యే హెూదా ఉంది అని మర్చిపోతున్నావు....



సందేశం టైమ్స్: సంగారెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఆగష్టు 22:కల్హేర్ మండలం కిస్టాపూర్ సొసైటీపై కాంగ్రెస్ నాయకులు కక్ష కడుతున్నారని పిఎసిఎస్ చైర్మన్ కృష్ణగౌడ్ ఆరోపించారు. నారాయణఖేడ్‌లోని బీఆర్ఎస్ కార్యాలయంలో మీడియా సమావేశం ఏర్పాటు చేసిన ఆయన, పాలన చేతకాక కాంగ్రెస్ నేతలు మాజీ ఎమ్మెల్యేపై బురద జల్లే ప్రయత్నం చేస్తున్నారని మండిపడ్డారు.ఎమ్మెల్యే హెూదా మర్చిపోయి వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేసిన కృష్ణగౌడ్ "అవినీతి చేస్తే ప్రభుత్వం కాంగ్రెస్దే%ొా% దమ్ముంటే నిరూపించండి" అంటూ కాంగ్రెస్ ప్రభుత్వానికి సవాల్ విసిరారు.కిస్టాపూర్ సొసైటీపై ఆరోపణలు రాజకీయ వేడి రగిలిస్తున్నాయి.

# సంపాదకీయం

## ఓట్ల చోరీలో దొరలెవ్వరు దొంగలెవ్వరు

గణితంలో మనం ఘటికులం! ఈ ఘనత ఇప్పటిది కాదు. సున్నాని కనిపెట్టటంతో ఆరంభమై దశాంశ పద్ధతిని ఉపయోగించటంతో వందల ఏళ్ల క్రితమే భారతీయుల ప్రతిభ ప్రపంచానికి వెల్లడైంది. ఇది ఒకవైపు చిత్రం. మరోవైపు చూస్తే లెక్కలను అస్తవ్యస్తంగా నిర్వహించటంలోనూ, అవసరాలకు అనుగుణంగా వాటిని అటూఇటూ చేయటంలో కూడా మనం దిట్టలమే! ప్రభుత్వానికి సంబంధించిన ఏ శాఖను చూసినా ఇప్పటికీ ఈ దృశ్యం కనపడుతుంది. ఓటర్ల జాబితాపై కాంగ్రెస్ నాయకుడు రాహుల్‌గాంధీ ఎక్కుపెట్టిన విమర్శలతో మన లెక్కలు, సమాచార విశ్వసనీయతపై సందేహాలు ఇంకా ఎక్కువయ్యాయి. మన ఆర్థిక వ్యవస్థకు సంబంధించి కీలక గణాంకాలపై ఇప్పటికే చాలా వివాదాలు ముసురుకున్నాయి. ఇప్పుడు వాటికి ఓటర్ల జాబితా కూడా తోడైంది. %ఓటర్ల జాబితాలో అనర్హులను చేర్చి బీజేపీకి అనుకూలంగా ఓట్లు వేయించటంలో ఎన్నికల కమిషన్ లాలూచీ పడిందన్న రాహుల్‌గాంధీ ఆరోపణలు అసాధారణమైనవి. ఏ ఉద్దేశంతో వాటిని చేసినా, వాటిల్లో సాధికారత ఎంత ఉన్నా ప్రస్తుత సందర్భంలో అవి లేవనెత్తిన సమస్యలు వ్యవస్థల పనితీరును లోతుగా పరిశీలించేటట్లు చేస్తున్నాయి. ఓటర్ల జాబితాలు నూటికినూరుపాళ్లూ పక్కాగా నిర్వహించలేకపోవటంలో పాపం ఎవరిది? ఎన్నికల ముందు ఓటర్ల జాబితాలో పేర్లు చేర్చినంత మాత్రాన అధికారంలో ఉన్న పార్టీ ఫలితాలను నిర్దేశించగలుగుతుందా? విపక్షాలు అధికారంలో ఉన్నచోట్ల రాష్ట్ర ప్రభుత్వాల అదుపు ఆజ్ఞల్లోనే ఉద్యోగ యంత్రాంగమంతా ఉంటుంది. కేంద్ర ఎన్నికల కమిషన్ ఢిల్లీ నుంచి హుకుం జారీచేస్తే ఓటర్ల జాబితాను అనర్హులతో నింపివేయటానికి అది సాహసిస్తుందా? అన్న కీలక ప్రశ్నలకు జవాబులివ్వటం అంత తేలికకాదు. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గ పరిధిలోని మహదేవపుర అసెంబ్లీ సెగ్మెంట్‌లో 1,00,250 మంది అనర్హులైన వారిని ఓటర్లుగా చేర్చి ఫలితాన్ని తారుమారు చేయగలిగిందన్న ఆరోపణకు సమర్థనగా రాహుల్‌గాంధీ ఇచ్చిన సమాచారాన్ని పరిశీలిస్తే అది ఏ ఒక్క నియోజకవర్గానికో పరిమితం కాదని సులువుగానే అర్థమవుతుంది. ఒకే ఇంటి నంబరుతో పదులకొద్దీ ఓటర్లు ఉండటం, అసలు అడ్రస్సే లేకుండా ఓటర్లుగా నమోదు కావటం, ఒక వ్యక్తి రెండుమూడు ఓటరు కార్డులు కలిగి ఉండటం, కార్డుల్లో ఉన్న ఫొటోలకు అసలు వ్యక్తులకు పొంతన లేకపోవటం, నియోజకవర్గాన్ని మార్చుకోటానికీ కొత్తగా ఓటర్లుగా నమోదుకావటానికీ వెసులుబాటు కల్పించే ఫామ్%-%6ను దుర్వినియోగం చేయటం.. ఇట్లా అయిదు అక్రమాలను పేర్కొని మహదేవపురలో భారీగా ఓట్ల చోరీ జరిగిందని రాహుల్‌గాంధీ ఆరోపించారు. ఆ ఆరోపణలను విచారించి నిజానిజాలను వెల్లడిస్తామని ఎన్నికల కమిషన్ హుందాగా చెప్పి ఉంటే పరిస్థితి వేరేరకంగా ఉండేది. ప్రతి ఆరోపణకూ తగిన ఆధారాలను పొందుపరుస్తూ అఫిడవిట్ దాఖలుచేయాలని ఎన్నికల కమిషన్ రాహుల్ గాంధీపై ఎదురుదాడికి దిగటంతో ఏదో కప్పిపుచ్చటానికి ప్రయత్నిస్తోందన్న భావన ప్రజల్లో బలపడింది. ఒక డోర్ నంబరులో పదులకొద్దీ ఓటర్లు ఎలా ఉంటారన్న విమర్శతో పాటు అసలు అడ్రస్సే లేని వాళ్లకు ఓటరు కార్డులు ఎలా ఇచ్చారన్న ఆరోపణకు కమిషన్ తాపీగా సుదీర్ఘ వివరణ ఇచ్చింది. ఇక ఒక వ్యక్తి రెండు కార్డులు కలిగి ఉండటం అక్రమమేననీ దానిపై మాత్రం దర్యాప్తు చేస్తామని ప్రకటించింది. ఓటర్ల జాబితాలో తప్పులను సరిదిద్దటానికే బిహార్‌లో తీవ్ర ప్రక్షాళనను చేపట్టామని చెప్పింది. దేశవ్యాప్తంగా దాన్ని అమలుచేస్తామనీ పునరుద్ఘాటించింది. గతంలో కూడా ఒకే అడ్రస్‌పై వందల ఓటర్ల కార్డులు ఉన్నాయన్న ఆరోపణలు వస్తే ఎలక్షన్ కమిషన్ ఈ తరహాలో వివరణ ఇచ్చిన సందర్భం లేదు. ఇప్పుడు మాత్రం డోర్ నంబర్ లేని వాళ్లకు సున్నా పేరుతో ఓటరు కార్డులు జారీచేశామని చెప్పుకొచ్చారు. స్థానిక సంస్థలు డోర్ నంబరు కేటాయించని ఇళ్లతో పాటు ఎక్కడో ఒకచోట తలదాచుకునే అనేక కుటుంబాలకు ఓటు హక్కుని నిరాకరించకుండా ఉండటానికే సున్నా అడ్రస్‌తో కార్డులు జారీచేశామని వివరించారు. అలాగే సమీపంలో ఉన్న డోర్‌నంబర్‌ను పేర్కొని అర్హులకు కార్డులు ఇచ్చామని కూడా చెప్పారు. నగర ప్రాంతాల్లోని బస్తీల్లో, మురికివాడల్లో ఇది సర్వసాధారణం. రాహుల్‌గాంధీ పేర్కొన్న అయిదు అక్రమాల్లో ప్రత్యక్షంగా అడ్రసుకు సంబంధించినవే 50 శాతానికి పైగా ఉన్నాయి. ఇక నియోజకవర్గ అడ్రస్ మార్పిడికి%-% కొత్త ఓటరు నమోదుకు సంబంధించిన అక్రమాన్ని కూడా వీటికి కలిపితే 85 శాతం అవుతాయి. వీటిల్లో కొత్త ఓటర్ల సంఖ్యని తీసివేస్తే అడ్రసు సంబంధిత ఆరోపణలే సింహభాగం ఉంటాయి. %ఢిల్లీ, ముంబయిల్లో 30 శాతంపైగా జనాభా మురికివాడల్లోనే నివసిస్తున్నారు. హైదరాబాద్, చెన్నై, బెంగళూరుల్లోనూ అంతే సంఖ్యలో ఉంటారు. మహదేవపురలో అక్రమ ఓటర్లుగా పేర్కొన్న 1,00,250 మందినీ ఎన్నికలకు ముందుగానే ఓటర్ల జాబితాలో చేర్చారా? లేదా? అన్న విషయం రాహుల్‌గాంధీ స్పష్టంగా చెప్పలేదు. కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు 2023 మేలో జరిగాయి. అప్పటికే మహదేవపురలో 6,07,255 మంది ఓటర్లుగా నమోదయ్యారు. 2024 లోక్‌సభ ఎన్నికల నాటికి ఆ సంఖ్య 6,59,826కు పెరిగింది. రెండు ఎన్నికల మధ్య ఏడాది వ్యవధిలో పెరిగిన ఓటర్లు 52,571 మంది మాత్రమే. ఇక 2008లో మహదేవపురలో ఓటర్లు 2,75,299 మంది ఉంటే లోక్‌సభ ఎన్నికల నాటికి ఆ సంఖ్య 6,59,826కు చేరటం అసాధారణంగా రాహుల్ పేర్కొన్నారు. అంటే 140 శాతం పెరుగుదల. బెంగళూరు సెంట్రల్ లోక్‌సభ నియోజకవర్గంలోని మిగతా అసెంబ్లీ సెగ్మెంట్లలో ఈ పెరుగుదల 26శాతం లోపే ఉంది.

# యానాంలో గ్యాస్‌పైప్ లైన్ లీక్..

# భయాందోళనలో ప్రజలు



కాకినాడ ఆగస్టు 22(సందేశం టైమ్స్)యానాంలో గ్యాస్ పైప్‌లైన్ లీక్ అయ్యింది. సముద్రం నుంచి యానాం మీదుగా వెళ్లే.. చమురు సంస్థల గ్యాస్‌పైప్ లైన్ ఒక్కసారిగా లీక్ అయ్యింది. దీంతో భారీగా మంటలు ఎగిసిపడటంతో.. సమీప గ్రామాల ప్రజలు భయందోళనకు గురయ్యారు. వెంటనే స్థానికులు అధికారులుకు సమాచారం అందించారు. అప్రమత్తమైన చమురు సంస్థల అధికారులు గ్యాస్ సరఫరాను సముంద్రంలోనే నిపివేశారు. అయితే ప్రమాద సమయంలో చుట్టుపక్కల ఎవరు లేకపోవడంతో ప్రమాదం తప్పింది. తరుచుగా జరుగున్న ఈ గ్యాస్ లీకేజీలపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. చమురు సంస్థల అధికారులు తరచుగా తనిఖీలు నిర్వహించాలని సూచిస్తున్నారు. అగ్ని ప్రమాదాలను నివారించడానికి అన్ని గ్యాస్ పైప్‌లైన్‌ల సమీపంలో భద్రతా ప్రోటోకాల్‌లను అనుసరించడం చాలా అవసరమని చెబతున్నారు. అలాగే.. ప్రజలు గ్యాస్ లీక్ వాసన వచ్చినట్లయితే లేదా ఏదైనా అనుమానించినట్లు అనిపించిన వెంటనే తెలియుజేయాలని అధికారులు కోరుతున్నారు. అయితే గతంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లాలో ఒక బావిలో రీ-డ్రిల్లింగ్ కార్యకలాపాల సమయంలో గ్యాస్ లీక్ కావడంతో తొమ్మిది మంది తీవ్ర అస్వస్థతకు గురైన సంగతి తెలిసిందే. కాగా, ఆ సమయంలో భారీగా గ్యాస్ వ్యాపించి స్థానికులు, సమీప గ్రామాల ప్రజలు సైతం ఇబ్బందులు పడ్డారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

# చెయ్యేరులో మునిగి

# ముగ్గురు ఎంబీప విద్యార్థులు మృతి



ఆగస్టు 22(సందేశం టైమ్స్) అన్నమయ్య జిల్లా రాజంపేట అన్నమాచార్య యూనివర్సిటీలో ఎంబీఏ ద్వితీయ సంవత్సరం చదువుతున్న ముగ్గురు విద్యార్థులు చెయ్యేరు నదిలో ఈతకు వెళ్లి ఇసుక గుంతల్లో మునిగి చనిపోయారు. మధ్యాహ్నం రాజంపేట నుంచి సుమారు 25 కిలోమీటర్ల దూరంలో ఉన్న రాజంపేట-రాయచోటి ఘాట్ రోడ్డులోని చెయ్యేరు నది వద్దకు 8 మంది విద్యార్థులు ఈతకు వెళ్లారు. భోజనాలు తీసుకుని గట్టు వద్ద తిని సరదాగా ఈత కొట్టేందుకు నీటిలోకి దిగారు. ఇటీవల చెయ్యేరు నదిలో బాలరాజుపల్లె వద్ద ఇసుక రీచ్ ఏర్పాటు చేశారు. ఇసుక తవ్వకాల కారణంగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడ్డాయి. నాలుగు రోజుల కిందట ఎగువ ప్రాంతాల్లో అధిక వర్షాలు పడడం, దానికితోడు పింఛా డ్యాం గేట్లు ఎత్తడం వల్ల నదిలోకి వరద నీరు చేరడంతో ఇసుక రీచ్‌లోని గుంతలను వీరు గుర్తించలేకపోయారు. దీంతో ఈతకు వెళ్లిన 8 మంది విద్యార్థుల్లో రాజంపేట మండలం గాలివారిపల్లెకు చెందిన సోంబత్తిన దిలీప్ మణి కుమార్(22), కడప జిల్లా ఒంటిమిట్ట మండలం కోనరాజుపల్లె గ్రామానికి చెందిన కొత్తూరు చంద్రశేఖర్ రెడ్డి(22), పోరుమామిళ్లకు చెందిన పీనరోతు కేశవ(22) ఇసుక గుంతల్లో ఇరుక్కుపోయి మృతిచెందారు. వీరికి ఈత రాకపోవడంతో మునిగిపోయి అక్కిడికక్కడే మృతిచెందారు. మన్నూరు పోలీసులు సంఘటన స్థలానికి వెళ్లి విద్యార్థుల మృతదేహాలను రాజంపేట ప్రభుత్వ ఆసుపత్రికి పోస్టుమార్టం నిమిత్తం తరలించారు. కేసు నమోదు చేసి వారి తల్లిదండ్రులకు సమాచారాన్ని అందించారు. మిగిలిన ఐదుగురు విద్యార్థులను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

# మాకు పదోన్నతులు లేవా




### ఏళ్ల తరబడి డీడీలుగానే ఉన్నాం

### హాస్పిటల్స్ అడ్మినిస్ట్రేటర్ పోస్టులు మాకే ఇవ్వాలి

### ఆరోగ్యశాఖలో గ్రూప్-1 అధికారుల డిమాండ్

అమరావతి, ఆగస్టు 22(సందేశం టైమ్స్) ఆరోగ్యశాఖలో పదోన్నతులు అందని ద్రాక్షలా మారాయి..! ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న డిప్యూటీ డైరెక్టర్ల(డీడీ)కు అతి కష్టంమీద జాయింట్ డైరెక్టర్లు (జేడీ)గా పదోన్నతి కల్పించేందుకు ప్రభుత్వం గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. అయితే... జేడీ స్థాయి పోస్టులు దాదాపు 15 ఉన్నా.. కేవలం 8 మందికే పదోన్నతి కల్పిస్తుండడంతో.. మిగిలిన వారు తమకు అన్యాయం జరుగుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ నుంచి అధికారులను తీసుకొచ్చేందుకు చూపించే శ్రద్ధ.. ఆరోగ్యశాఖలోనే విధులు నిర్వహిస్తున్న గ్రూప్-1 అధికారులకు పదోన్నతులు కల్పించే విషయంలో చూపించడం లేదని విమర్శిస్తున్నారు. ప్రస్తుతం ఆరోగ్యశాఖలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ పోస్టులు 88, అసిస్టెంట్ డైరెక్టర్ పోస్టులు 42, డిప్యూటీ డైరెక్టర్ పోస్టులు 11, జాయింట్ డైరెక్టర్ పోస్టులు 2, అడిషనల్ డైరెక్టర్ పోస్టులు 3 ఉన్నాయి. వాస్తవానికి కనీసం 21 డిప్యూటీ డైరెక్టర్, 11 జాయింట్ డైరెక్టర్, 5 అడిషనల్ డైరెక్టర్ పోస్టులు ఉండాలి. కానీ పై కేడర్ పోస్టులు తక్కువ ఉండడంతో కొంతమంది 18 ఏళ్ల నుంచి డీడీలుగానే ఉండిపోయారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తాజాగా 13 మంది డీడీలకు జేడీలుగా పదోన్నతి కల్పించేందుకు అవకాశం ఇచ్చింది. కానీ ఆరోగ్యశాఖ మాత్రం 8 మందికే జేడీలుగా పదోన్నతి కల్పిస్తోంది. దీంతో మరో ఐదుగురు డీడీలు పదోన్నతికి దూరమవుతున్నారు.

# డీఎస్సీ మెరిట్ జాబితా.. అభ్యర్థులకు అలర్ట్




అమరావతి, ఆగస్టు 22(సందేశం టైమ్స్)ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పారదర్శకంగా డీఎస్సీ నియామకాలు చేపడుతోందని డీఎస్సీ-2025 కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి స్పష్టం చేశారు. అర్హులైన అభ్యర్థులను పారదర్శకంగా నియమించడమే ప్రభుత్వ దృఢ సంకల్పమని వ్యాఖ్యానించారు. స్పోర్ట్స్ కోటా మెరిట్ జాబితా కూడా పూర్తి అయిన నేపథ్యంలో ఈ నెల 22వ తేదీన మెరిట్ లిస్ట్ విడుదల చేయడానికి తగిన ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. మెరిట్ లిస్ట్ జాబితా డీఎస్సీ అధికారిక వెబ్‌సైటుతో పాటు జిల్లా విద్యాధికారి వెబ్‌సైటులో కూడా ఉంచుతామని తెలిపారు. అభ్యర్థులు ఈ వెబ్‌సైట్స్ నుంచి మాత్రమే సమాచారం పొందాలని సూచించారు. వివిధ కేటగిరీలకు సంబంధించిన పోస్టుల నియామక ప్రక్రియలో భాగంగా 'జోన్ ఆఫ్ కన్సిడరేషన్' లోకి వచ్చిన అభ్యర్థులకు తమ వ్యక్తిగత లాగిన్ ద్వారా కాల్ లెటర్ అందించబడుతుందని క్లారిటీ ఇచ్చారు. సదరు అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఇటీవల తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రం, గెజిటెడ్ అధికారితో ధ్రువీకరించిన మూడు సెట్ల జిరాక్స్ కాపీలు, 5 పాస్‌పోర్టు సైజు ఫొటోలతో సర్టిఫికెట్ల వెరిఫికేషన్‌కు వ్యక్తిగతంగా హాజరు కావాల్సి ఉంటుందని తెలిపారు. వెరిఫికేషన్‌కు హాజరు కావడానికి మునుపే సంబంధిత సర్టిఫికెట్లను వెబ్‌సైట్స్‌లో అప్‌లోడ్ చేయడం తప్పనిసరని డీఎస్సీ-2025 కన్వీనర్ ఎంవీ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. వెరిఫికేషన్ సమయంలో సమర్పించాల్సిన సర్టిఫికెట్ల వివరాలతో కూడిన చెక్‌లిస్ట్ డీఎస్సీ వెబ్‌సైట్స్‌లో అందుబాటులో ఉంచుతామని వెల్లడించారు.

# పెరిగిన వరద ఉధృతి.. జల దిగ్బంధంలో 140 గ్రామాలు



- ♦ పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు బంద్
- ♦ ధవళేశ్వరం వద్ద మొదటి ప్రమాద హెచ్చరిక జారీ
- ♦ సముద్రంలోకి 12 లక్షల క్యూసెక్కుల నీరు
- ♦ ప్రజలు అప్రమత్తంగా ఉండాలి: విపత్తుల సంస్థ

ఆగస్టు 22(సందేశం టైమ్స్))ఎగువ రాష్ట్రాల్లో కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి వరద ఉధృతి అంతకంతకూ పెరుగుతూ ఉగ్రరూపం దాల్చుతోంది. దీంతో పోలవరం ముంపు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి సుమారు 140 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి.ధవళేశ్వరం వద్ద నీటిమట్టం 11.75 అడుగులకు చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీచేశారు. ఇది ఇంకా పెరుగుతూ రాత్రి 7 గంటలకు 13 అడుగులకు చేరుకుంది. సముద్రంలోకి 12,12,773 క్యూసెక్కుల నీరు ప్రవహిస్తోంది. వరద ఉధృతి రెండో ప్రమాద హెచ్చరిక స్థాయి(13.75 అడుగులు)కి పెరుగుతుందని అధికారులు అంచనా వేశారు. అదే సమయంలో కాళేశ్వరం, పేరూరు వద్ద గోదావరి నీటిమట్టం తగ్గుతోంది. భద్రాచలం వద్ద నిలకడగా కొనసాగుతోంది. ఏలూరు జిల్లాలోని వేలేరుపాడు, కుక్కునూరు మండలాల్లో 29 గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. కుక్కునూరు మండలంలో 1,222 కుటుంబాలు, వేలేరుపాడు మండలంలో 2,468 కుటుంబాలు ముంపు బారిన పడ్డాయి. ప్రభావిత గ్రామాల్లో జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి పర్యటించారు. అల్లూరి జిల్లా చింతూరు, కూనవరం, వరరామచంద్రపురం మండలాల్లోనూ పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి. వరరామచంద్రపురం మండలంలో 40 గ్రామాలు రెండు రోజులుగా జలదిగ్బంధలోనే ఉన్నాయి. కూనవరం మండలంలోని సుమారు 47 గ్రామాలు జలదిగ్బంధంలో చిక్కుకున్నాయి. శబరి ఏరియాలో 20 గ్రామాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి అంధకారంలో ఉన్నాయి. అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్, చింతూరు ఐటీడీఏ పీవో శుభం నొఖ్వాల్ కూనవరం మండలంలో పర్యటించి వరద పరిస్థితిని సమీక్షించారు. వరద నేపథ్యంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను అధికారులకు సూచించారు. ఇక కొల్లేరు వరద ఉధృతి స్వల్పంగా తగ్గడంతో రహదారులు కొద్దికొద్దిగా ముంపు నుంచి బయటపడుతున్నాయి. పోలవరం ప్రాజెక్టు వద్ద గోదావరి నీటిమట్టం అనూహ్యంగా పెరిగింది.దీంతో ప్రాజెక్టు నుంచి 10,95,616 క్యూసెక్కులను దిగువకు విడుదల చేస్తున్నారు. ప్రాజెక్టు స్పిల్‌వే ఎగువన 33.100 మీటర్లు, దిగువన 24.630 మీటర్లు నమోదైనట్టు జలవనరులశాఖ అధికారులు తెలిపారు. కాగా, భద్రాచలం వద్ద గోదావరి వరద ఉధృతి తగ్గుముఖం పడుతోందని విపత్తుల నిర్వహణ సంస్థ తెలిపింది. కృష్ణానదిలోనూ మొదటి ప్రమాద హెచ్చరిక కొనసాగుతుందని తెలిపింది. ప్రకాశం బ్యారేజి గుండా 5.02 లక్షల క్యూసెక్కుల నీరు సముద్రంలోకి ప్రవహిస్తోంది. వరద పూర్తిస్థాయిలో తగ్గే వరకు లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించింది.25న అల్పపీడనం విశాఖపట్నం, కోస్తా, రాయలసీమ పరిసరాలు, ఇంకా బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనాలు, ద్రోణులు లేవు. దీంతో రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు బలహీనంగా ఉన్నాయి. సముద్రం నుంచి భూఉపరితలంపైకి తేమగాలులు రాకపోవడంతో కోస్తా, రాయలసీమల్లోని చాలా ప్రాంతాల్లో పొడి వాతావరణం నెలకొంది. కొన్నిచోట్ల ఎండ తీవ్రంగా ఉంది. కావలిలో 37 డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. రానున్న రెండు, మూడు రోజుల్లో కోస్తా, రాయలసీమల్లో అక్కడక్కడ తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది. ఈనెల 24వ తేదీన ఉత్తర ఒడిశా, పశ్చిమ బెంగాల్‌కు ఆనుకుని వాయువ్య బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఆవరించనుంది. దీని ప్రభావంతో ఈనెల 25న అదే ప్రాంతంలో అల్పపీడనం ఏర్పడుతుందని వాతావరణ శాఖ పేర్కొంది. ఆ ప్రభావంతో ఈనెల 25, 26 తేదీల్లో ఉత్తరకోస్తాలో వర్షాలు కురుస్తాయని తెలిపింది.

## కేర్ టేకరే హంతకుడు



తిరుపతి(నేరవిభాగం), ఆగస్టు 22(సందేశం టైమ్స్): పక్షవాతంతో బాధపడుతున్న వ్యక్తికి అతడు కేర్ టేకర్. ఏడాదిగా ఆ ఇంట్లో వాళ్లతో బాగా ఉంటూ, నమ్మకం పెంచుకున్నాడు. ఎనిమిది గ్రాముల కమ్మల కోసం ఆ ఇంట్లోని వృద్ధురాలిని హతమార్చాడు రవి. ఇతడి కోసం పోలీసులు గాలిస్తున్నారు. వివరాలిలా ఉన్నాయి. తిరుపతికి చెందిన షణ్ముగం కొంతకాలంగా పక్షవాతంతో బాధపడుతున్నారు. ఇతడి కుమారుడు శివ ఆనంద్ హైదరాబాదులో సాఫ్ట్‌వేర్ ఇంజనీర్. తన తండ్రి కోసం ఇటీవల తిరుపతి– రేణిగుంట రోడ్డులోని సీపీఆర్ విల్లాసలో ఒక ప్లాటు కొన్నారు. తండ్రికి కేర్ టేకర్ కోసం విజయవాడలోని ఒక ఏజెన్సీని సంప్రదించారు. విజయవాడ సమీపంలోని తిరువూరుకు చెందిన రవిని ఆ ఏజెన్సీ ఏడాది క్రితం ఎంపిక చేసి తిరుపతికి పంపింది. ప్రతినెలా రవికి రూ.24,000 జీతం చెల్లిస్తుండగా, ఇందులో ఏజెన్సీ రూ 9,000 పట్టుకుని 15,000 ఇచ్చేవారు. ఈ జీతం చాలదని రవి ఆగిపోవడంతో.. శివ ఆనంద్ నేరుగా అతడినే సంప్రదించి నెలకు రూ.22 వేల జీతం ఇస్తామని ఒప్పించారు. అప్పటి నుంచి షణ్ముగంకు అవసరమైన సేవలు చేస్తున్నాడు. షణ్ముగం సోదరి ధనలక్ష్మి కూడా కొంతకాలంగా వీరితో ఉంటున్నారు. కాగా, వర్క్ ఫ్రం హోం చేస్తున్న శివ ఆనంద్‌కు కంపెనీ నుంచి ఫోన్ చేసి హైదరాబాదులోని మీటింగ్‌కు రావాలని పిలిచారు. దీంతో సాయంత్రం అతడు వెళ్లిపోయారు. ఆ రాత్రి దివానాపై నిద్రిస్తున్న శివ ఆనంద్ మేనత్త ధనలక్ష్మి(73) చెవిలో ఉన్న దాదాపు 8 గ్రాముల బంగారు కమ్మలు కాజేయాలనే దురాశతో రవి ఆమె హత్యకు పథకం వేశాడు. అర్ధరాత్రి సమయంలో ఆమె గొంతుకోసి బంగారు కమ్మలు లాక్కొన్నాడు. తాను ధరించిన దుస్తులు అక్కడే మరో దుస్తులు వేసుకుని పరారయ్యాడు. ఉదయం ఇంటికొచ్చిన పనిమనిషి బుజ్జమ్మ.. అక్కడి దృశ్యాన్ని చూసి ఆందోళన చెందారు. వెంటనే శివ ఆనంద్‌కు ఫోన్ చేసి చెప్పగా.. అతడు అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేశారు. డీఎస్పీ భక్తవత్సలం, సీఐ రాంకిషోర్, ఎస్ఐలు నాగార్జునరెడ్డి, లోకేషబాబు, వేలి ముద్రల నిపుణులు సంఘటన స్థలాన్ని పరిశీలించారు. ఇంట్లో పనిచేస్తున్న కేర్ టేకర్ ఈ హత్యకు ఒడి గట్టినట్లు సీసీ ఫుటేజీల ద్వారా గమనించారు. రక్తం మరకలున్న రవి దుస్తులను సీజ్ చేశారు. నిందితుడి కోసం ప్రత్యేక బృందాలు గాలిస్తున్నాయి.

## బ్యాంకర్లు సహకరిస్తేనే బాధితులకు న్యాయం



అమరావతి, ఆగస్టు 22(సందేశం టైమ్స్) ఆర్థిక మోసాలను అరికట్టేందుకు బ్యాంకుల నుంచి పూర్తి సహకారం అవసరమని సీఐడీ డీజీ రవిశంకర్ అయ్యన్నార్ అన్నారు. దర్యాప్తు ఏజెన్సీలు, ఆర్థిక సంస్థలు ఉమ్మడి కార్యాచరణతో ముందుకు వెళితేనే ఆర్థిక నేరాలను అరికట్టి, బాధితులకు న్యాయం చేయొచ్చన్నారు. అగ్రిగోల్డ్ కేసుతోపాటు రాష్ట్రంలోని పలు ఆర్థిక నేరాల కేసుల దర్యాప్తుపై మంగళగిరిలోని రాష్ట్ర పోలీసు ప్రధాన కార్యాలయంలో ఆయన సమీక్ష నిర్వహించారు. పలు జిల్లాల సీఐడీ అధికారులు, బ్యాంకర్లు హాజరైన ఈ సమావేశంలో అయ్యన్నార్ మాట్లాడుతూ ప్రజల విశ్వాసం, ఆర్థిక స్థిరత్వం కోసం పోలీసులకు బ్యాంకర్లు పూర్తిగా సహకరించాలని కోరారు. ఆర్థిక నేరాల విభాగం ఎస్పీ మాట్లాడుతూ సైబర్ మోసాల బాధితులు హెల్ప్‌లైన్–1930కు ఫోన్ చేస్తే డబ్బు సీజ్ చేసేందుకు అవకాశం ఉంటుందని, దీనిపై ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు.

## ఉప్పుటేరులో మత్స్యఘోష



అచ్యుతాపురం, ఆగస్టు 22(సందేశం టైమ్స్) మండలంలోని పూడిమడక ఉప్పుటేరులో మరోసారి చేపలు మృత్యువాత పడ్డాయి. ప్రత్యేక ఆర్థిక మండలిలోని ఫార్మా కంపెనీల నుంచి విడుదల చేస్తున్న ద్రవ రసాయన వ్యర్థాల కారణంగానే చేపలు చనిపోతున్నాయని మత్స్యకార నాయకులు ఆరోపిస్తున్నారు. వర్షాలు కురిసినప్పుడు కొన్ని పరిశ్రమల నిర్వాహకులు రసాయన వ్యర్థాలను శుద్ధి చేయకుండా, ట్యాంకర్లతో రాత్రిపూట బయటకు తీసుకువచ్చి ఉప్పుటేరులో కలిపేయడం పరిపాటిగా మారిందని ఆరోపించారు.ప మూడు రోజుల నుంచి వర్షాలు కురుస్తుండడంతో కాంపెనీల్లో నుంచి విడుదల చేస్తున్న కాలుష్య రసాయన వ్యర్థాల కారణంగా చేపలు చనిపోతున్నాయని అన్నారు. గురువారం ఉప్పుటేరులో పెద్దసంఖ్యలో చేపలు చనిపోయి, తీరానికి కొట్టుకువచ్చిన చోటుకు మత్స్యకార నాయకులు వెళ్లి పరిశీలించారు. ఈ సమస్యను గతంలో పలుమార్లు ఏపీఐఐసీ, కాలుష్య నియంత్రణ మండలి అధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టించుకోవడం లేదని ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించకపోతే సెజ్ ఏపీఐఐసీ కార్యాలయం వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మిడి అప్పారావు, ఉమ్మిడి జగన్, దేముడు, మహేష్, వై శ్రీను, అచ్చయ్య, పోలయ్య, అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వాడ్రాపల్లి ఉప సర్పంచ్ మృతి



మునగపాక, ఆగస్టు 22(సందేశం టైమ్స్) తాడే పామై కాటేసిన చందంగా.. వృత్తి పరికరం యమపాశంగా మారి ఒకరి ప్రాణాలు తీసింది. మండలంలోని వాడ్రాపల్లిలో జరిగిన ఈ సంఘటనలో పంచాయతీ ఉప సర్పంచ్ మృతిచెందారు. ఇందుకు సంబంధించి కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాలిలా వున్నాయి. పంచాయతీ ఉప సర్పంచ్ కాకి ఈశ్వరరావు (52) వాడ్రాపల్లి ఆవలో చేపలవేట, కొబ్బరికాయల వ్యాపారం చేస్తూ జీవనం సాగిస్తున్నారు. రోజూ మాదిరిగానే ఉదయం ఏడు గంటలకు ఇంటి నుంచి వాడ్రాపల్లి ఆవకు, కొంతసేపటి తరువాత కొబ్బరితోటకు వెళ్లారు. ఇక్కడ పని పూర్తయిన తరువాత ద్విచక్ర వాహనంపై తిరిగి ఇంటికి బయలుదేరారు. దారిలో వాహనం అదుపుతప్పి కిందపడిపోయారు. ఈ క్రమంలో తన వెంట తీసుకువస్తున్న కొబ్బరికాయలు వలిచే గునపాం అతని కుడికాలు, పొట్టభాగంలో బలంగా గుచ్చుకుంది. తీవ్ర గాయాలైన ఈశ్వరరావును అనకాపల్లి ఎన్టీఆర్ ఆస్పత్రికి తరలించారు.

## అరుదైన అలుగు ప్రత్యక్షం



విజయనగరం కల్చరల్, ఆగస్టు 22(సందేశం టైమ్స్)డెంకాడ మండలం గుణుపూరుపేటలో రాత్రి అరుదైన అలుగు (చిప్పలు) ప్రత్యక్షమైంది. కొండ ప్రాంతం నుంచి ఈ వన్యప్రాణి గ్రామంలోకి వచ్చేసింది. మురికికాలువ నుంచి వెళ్తుండగా రాత్రి 10గంటల సమయంలో గ్రామస్థులు గుర్తించి బయటకు తీశారు. అనంతరం జిల్లా అటవీశాఖాధికారి కొండలరావుకు సమాచారం అందించారు. ఆయన ఆదేశాల మేరకు డిప్యూటీ రేంజర్ బి.సుబ్బారావు సిబ్బందితో రాత్రి 11 గంటలకు గ్రామానికి చేరుకున్నారు. అలుగును గ్రామ యువత అటవీ అధికారులకు అప్పగించారు. అనంతరం బేతనాపల్లి సమీపంలో వున్న అటవీప్రాంతంలో అలుగును విడిచిపెట్టారు. ఈ అలుగు ప్రస్తుతం అంతరించిపోతున్న జాతుల్లో ఒకటిగా చెబుతున్నారు. అరుదుగా కన్పించే ఈ అలుగు ఖరీదైనదని, తమకు అప్పగించడం వల్ల అరుదైన వన్యప్రాణిని సంరక్షించినట్టు అయ్యిందని అటవీశాఖాధికారి కొండలరావు గ్రామస్థులను అభినందించారు.

# అంగనవాడీలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి



పాణ్యం, ఆగస్టు 22(సందేశం టైమ్స్) కూటమి ప్రభుత్వం అంగనవాడీలకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని సీఐటీయూ మండల కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. తహసీల్దారు కార్యాలయం వద్ద సీఐటీయూ ఆధ్వర్యంలో అంగనవాడీలు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల హామీలలో భాగంగా ఇచ్చిన అంగనవాడీల సమస్యలను పరిష్కరించాలన్నారు. రకరకాల యాప్‌లు లేకుండా ఒకే యాప్‌ను అమ లు చేస్తామని, రిటైర్డ్ బెనిఫిట్స్ అమలు చేస్తామని హామీ ఇచ్చారన్నారు. ఫేస్ యాప్, ఎఫ్ఆర్ఎస్ యావ్ వంటి రకరకాల యావ్‌లతో అంగనవాడీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. యువగళం పాద యాత్రలో నారా లోకేశ ఇచ్చిన వేతన పెంపు, ప్రమోషనల ఊసే లేదన్నారు. అర్హులైన వారికి రెండు ప్రమోషనలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం డిటీ శివప్రసాద రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగనవాడీ సంఘాల నాయకురాళ్లు వెంకటమ్మ, మాబున్నీసా, మరియమ్మ, స్వ రూప, వసంత వివిధ గ్రామాల అంగనవాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# రిటైర్డ్ ఉద్యోగి ప్రాణాలు కాపాడిన పోలీస్



ఎమ్మిగనూరు,ఆగస్టు 22(సందేశం టైమ్స్)టిఫిన్ సెంటర్‌లో ఓ రిటైర్డ్ ఉద్యోగి ఆకస్మాత్తుగా కుప్పకూలి పడిపోగా అదే సమయంలో అక్కడికి వచ్చిన నందవరం హెడ్ కానిస్టేబుల్ కొందదరామిరెడ్డి సీపీఆర్ చేసి ప్రాణాలు కాపాడిన సంఘటన ఎమ్మిగనూరు లో చోటుచేసుకుంది. పట్టణంలోని ఎస్సీ కాలనీలో నివాసం ఉంటున్న రిటైర్ట్ ఉద్యోగి రాజశేఖర్ అల్పాహారం చేసేందుకు పెద్దబావి ప్రాంతంలో ఉన్న అమరావతి టిఫిన్ సెంటర్‌కు వెళ్లాడు. ఈ క్రమంలో ఉన్నట్టుండి స్పృహ తప్పి కుప్పకూలాడు. మూర్ఛవచ్చిందని స్థానికులు చేతిలో తాళాలు పట్టించారు. ఇదే సమయంలో టిఫిన్ సెంటర్‌కు వచ్చిన కోదండరామిరెడ్డి అందరిని పక్కకు జరిపి బాధితుడి ఛాతీపై 10 నిమిషాలు సీపీఆర్ చేశాడు. దీంతో రాజశేఖర్ లేచి కూర్చున్నాడు. తేరుకు న్నాక మరో సారి కళ్లుతిరిగి కిందకు పడి పోయాడు. దీంతో గుండెపోటు అని గుర్తించిన ఏఎస్ఐ వెంటనే అంబులెన్స్‌కు ఫోన్‌చేసి మరోసారి సీపీఆర్ చేశాడు. బాధితుడు స్పృహలోకి రావటంతో అంబు లెన్స్‌లో చికిత్స నిమిత్తం ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. సమా చారం అందుకున్న కుటుంబ సభ్యులు ఆసుపత్రికి చేరుకుని వైద్యుల సూచనమే రకు మెరుగైన వైద్యం కోసం కర్నూలుకు తరలించారు. ప్రస్తుతం రాజశేఖర్ ఆరో గ్యం నిలకడగా ఉ ంది. కాగా సకాలంలో సీపీఆర్ చేసిన నందవరంహెడ్ కానిస్టేబుల్‌ను పలువురు అభినందించారు.

# ఆసుపత్రి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



అనంతపురం కలెక్టరేట్ ఆఆగస్టు 22(సందేశం టైమ్స్) అనంతపురం సర్వజన ఆసుపత్రిలోపాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్ట్, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు నగర కార్యదర్శి ముర్తుజ డిమాండ్ చేశారు. సిఐటియు ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రుల్లో పని చేస్తున్న కార్మికులతో కలిసి నగరంలోని సంగమేష్ సర్కిల్ నుంచి కలెక్టరేట్ వరకూ ర్యాలీగా వెళ్లి ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ సూపరింటెండెంట్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ ఆసుపత్రులో పని చేస్తే కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వ యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. దాదాపు 20 ఏళ్ల నుంచి కాంట్రాక్ట్ కార్మికులుగా పని చేస్తున్నప్పటికీ కనీస వేతనం, ఇఎస్ఐ, పిఎఫ్ అమలు చేయడం లేదన్నారు. కాంట్రాక్టర్ రమేష్‌గౌడ్ ఆరేళ్ల నుంచి వెట్టి చాకిరీ చేయించుకుంటున్నారన్నారు. జీవో ప్రకారం రూ.18,500 ఇవ్వాల్సి ఉండగా రూ.11,700 మాత్రమే ఇస్తున్నారన్నారు. పిఎఫ్ కట్ అయినప్పటికీ అకౌంట్లో జమకావడం లేదన్నారు. ఇక డ్రస్సులు, పరికరాలు ఇవ్వడం లేదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి సర్వజనతోపాటు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, లేనిపక్షంలో ఆందోళనలను తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కోశాధికారి గోపాల్, జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు, నగర కోశాధికారి శ్రీనివాసులు, ఆజాం, ఆదినారాయణ, లక్ష్మీనారాయణ, వందమందికి పైగా కార్మికులు పాల్గొన్నారు.

# 2.70 కిలోల గంజాయి స్వాధీనం



ఇచ్ఛాపురం,ఆగస్టు 22(సందేశం టైమ్స్) ఒడిశాలోని బరంపురంలో కొనుగోలు చేసిన 2.70 కిలోల గంజాయిని రే ణుగుంటకు తరలించేం దుకు సిద్ధమవుతున్న వ్యక్తిని పోలీసులు ప ట్టుకున్నారు. సీఐ మీసాల చిన్నమనాయుడు ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడించారు. ఉత్తర ప్రదేశ్‌కు చెందిన అనూజ్ కుమార్ రేణిగుంట రైల్వేస్టేషన్ సమీపంలో నివాసం ఉంటూ ఓ వస్త్ర దుకాణంలో పనిచేస్తున్నారు. ఈ క్రమంలో ఒడిశాకు చెందిన సా గర్‌తో పరిచయం ఏర్పడింది. సాగర్ ఒడిశా రాష్ట్రం గుమ్మ ప్రాంతానికి చెందిన గంజాయి వ్యాపారి సునీల్ కుమార్‌ను అనూజ్ కుమార్‌కు ఫోన్‌లో పరిచయం చేశాడు. ఈ క్రమంలో ఒడిశా రాష్ట్రం బరంపురం చేరుకున్న అనూజ్ కుమార్ గంజాయిని సునీల్ కుమార్ వద్ద కొనుగోలు చేసి ఇచ్ఛాపురం రైల్వే స్టేషన్‌కు చేరుకున్నాడు. ఇదే సమయంలో పోలీసులు అతని వద్ద ఉన్న బ్యాగును తనిఖీ చేయగా 2.70 కిలోల గంజాయిని గుర్తించారు. దీంతో గంజాయిని సీజ్ చేసి, అనూజ్‌కుమార్‌ను అరెస్ట్ చేసినట్టు సీఐ తెలిపారు.

# వైకల్యం కనిపిస్తున్నా పింఛన్లు రద్దు



ప్రత్తిపాడు ఆగస్టు 22(సందేశం టైమ్స్): మండలంలోని గొట్టిపాడుకు చెందిన కట్టా కోటేశ్వరరావు, మమత దంపతు రెండో కుమార్తె పుట్టు వికలాంగురాలు. నడవలేదు, మాట్లాడలేదు. సోరియాసిస్, ఇతర ఆరోగ్య సమస్యలూ ఉన్నాయి. వైద్యం చేయించినా ఫలితం దక్కలేదు. పదేళ్ల ఆ బాలిక 2019 నుండి పింఛను పొందుతుండగా ప్రస్తుతం తొలగించారు. ఆ బాలికను ఎత్తుకుని తల్లి ఎంపిడిఒ కార్యాలయానికి వచ్చారునడింపాలేనికి చెందిన షేక్ గౌస్య నడవలేక మంచానికే పరిమితమైంది. ఫిట్స్‌కుడా వస్తుంటాయి. ఆమె పింఛనూ రద్దు చేయగా ఆమె కుటుంబీకులు ఎంపిడిఒ కార్యాలయం వద్దకు నానా ఇబ్బందులు పడుతూ ఆమెను తీసుకొచ్చారు. ఈ విధంగా మండలంలోని పలువురు వికలాంగుల పింఛన్లను రద్దు చేయడంతో ఆయా కుటుంబాలు ప్రభుత్వ కార్యాలయా చూట్టూ తిరుగుతూ యాతన పడుతున్నారు. ఇటీవల అధికారులు సర్వే చేపట్టగా కొంతమంది పింఛన్లను రద్దు చేసినట్లు గ్రామ సచివాలయ వెల్ఫేర్ అసిస్టెంట్‌లు నోటీసులను అందించారు. నోటీసులు అందుకున్నవారు ఎంపిడిఒ కార్యాలయం వద్దకు వెళ్లాలని చెప్పడంతో వికలాంగుల కుటుంబీకులు బాధితుల్ని నానా అవస్థలు పడుతూ కార్యాలయం వద్దకు చేరుకున్నారు.

# పింఛన్ల కోతలపై కన్నెర్ర..!



అనంతపురం ఆగస్టు 22(సందేశం టైమ్స్) పింఛన్లలో కోతలపై వికలాంగులు కన్నెర్ర చేశారు. తొలగించిన పింఛన్లు అన్నింటినీ వెంటనే యథావిధిగా పునరుద్ధరించాలని డిమాండ్ చేస్తూ అనంతపురం కలెక్టరేట్ వద్ద వికలాంగులు ఉదయం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. దివ్యాంగుల జెఎసి ఆధ్వర్యం చేపట్టిన ఈ నిరసనలో పెద్ద సంఖ్యలో వికలాంగులు పాల్గొన్నారు. కలెక్టరొచ్చి తమ పింఛన్లు తొలగించమని స్పష్టమైన హామీ ఇచ్చేంత వరకు తిరిగి వెళ్లమంటూ కలెక్టరేట్ ప్రధాన ద్వారం వద్ద బైఠాయించారు. ఆందోళన జరుగుతుండగా కళ్యాణదుర్గం ప్రాంతానికి చెందిన ఉదీప్ సింహా అనే వికలాంగుడు ఒంటిపై పెట్రోల్ పోసుకుని ఆత్మహత్యాయత్నంకు ప్రయత్నించాడు. పక్కనే ఉన్న తోటి మిత్రులు, పోలీసులు అడ్డుకుని ఆయన ఒంటిపై నీళ్లు పోసి అడ్డుకున్నారు. ఆందోళన చేస్తున్న వారి వద్దకు కలెక్టర్ డా.ఎవి.వినోద్‌కుమార్ రాగానే వికలాంగులు తమ నోటికాడి కూడు లాగేయొద్దు సార్ అంటూ కాళ్ల మీద పడి వేడుకున్నారు. కలెక్టర్ స్పందిస్తూ అర్హులు ఎవరికీ అన్యాయం జరగకుండా అందరికీ పింఛన్ అందే విధంగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. గాండ్లపెంట మండలంలో వికలాంగుడు ఆత్మహత్యాయత్నం గాండ్లపెంట : అధికారులు అనర్హత నోటీసు ఇవ్వడంతో తనకు ఇక పింఛన్ రాదేమో అన్న ఆందోళనతో శ్రీ సత్యసాయి జిల్లా గాండ్లపెంట మండలం పల్లెవాండ్లపల్లి గ్రామానికి చెందిన బి.నాగార్జున అనే వికలాంగుడు ఆత్మహత్యకు యత్నించాడు. పింఛన్‌పైనా ఆధారపడి జీవిస్తున్న ఆయన అధికారులు ఇచ్చిన నోటీసుతో ఆందోళనకు గురై ఇంట్లో పురుగుల మందు తాగాడు. వెంటనే గుర్తించిన కుటుంబ సభ్యులు అతన్ని చికిత్స నిమిత్తం కదిరి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రస్తుతం ఆయన ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు.

# మామిడి తోటలో.. రేషన్ బియ్యం దందా!

నూజివీడు, ఆగస్టు 22(సందేశం టైమ్స్)నూజివీడు నియోజకవర్గంలోని ఆగిరిపల్లి కేంద్రంగా పెద్ద ఎత్తున రేషన్ బియ్యం అక్రమంగా రవాణా జరుగుతోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అడపాదడపా అధికారులు అక్రమ రేషన్ బియ్యాన్ని పట్టుకున్నట్టు చూపుతున్నా బియ్యం అక్రమ రవాణాను అరికట్టలేకపోతున్నారు. నూజివీడు మండలం నుంచి ఒకరు, ఆగిరిపల్లి నుంచి మరొకరు సంయుక్తంగా ఈ బియ్యం అక్రమ రవాణాలో ప్రధాన పాత్ర పోషిస్తున్నారని ప్రచారంలో ఉంది. నూజివీడు, తిరువూరు, గన్నవరం మండలాల్లోని కొన్ని గ్రామాలు, మైలవరం మండలంలోని కొన్ని గ్రామాలు నుంచి రేషన్ బియ్యాన్ని వీరు కొనుగోలు చేస్తున్నారు. ఆ బియ్యాన్ని ఆగిరిపల్లిశోభనాపురం రోడ్డులోని ఓ మామిడి తోటకు చేర్చి అక్కడి నుంచి ప్రతీ నెలా 1వ తేదీ నుంచి 15వ తేదీలోపు 30 నుంచి 40 లారీల రేషన్ బియ్యాన్ని రాత్రివేళ చెన్నై పోర్టుకు తరలిస్తున్నట్టు సమాచారం. గతంలో ఈ బియ్యం కాకినాడ పోర్టుకు వెళ్లేవి. అక్కడ ప్రస్తుతం ఉన్న పరిస్థితుల దృష్ట్యా వీరు చెన్నైకి తరలిస్తునట్టు సమాచారం. ఆగిరిపల్లి నుంచి నెల్లూరు వరకు ఒక బిల్లుపైన, నెల్లూరు నుంచి చెన్నైకి మరో బిల్లు పైన ఈ బియ్యం అక్రమ రవాణా సాగుతున్నట్టు ప్రచారంలో ఉంది. ఏ పార్టీ అధికారంలో ఉ న్నా ఈ బియ్యం అక్రమ రవాణాదారులుకు ఎదురేలేదు. అక్రమ రవాణాను అదుపు చేయాల్సిన వ్యవస్థలన్నింటిని ఈ అక్రమ బియ్యం వ్యాపారులు మేనేజ్ చేస్తున్నారు. అతి సాధారణ రేషన్ డీలర్ స్థాయి నుంచి వచ్చిన ఈ అక్రమ బియ్యం వ్యాపారులు నేడు అధికారులను, స్థానిక ప్రజాప్రతినిధులను శాసించే స్థాయికి ఎదిగారన్న ఆరోపణలున్నాయి.

# అనుమానాస్పద స్థితిలో మహిళ మృతి




రామభద్రపురం, ఆగస్టు 22(సందేశం టైమ్స్)తారాపురం గ్రామానికి చెందిన ఓ మహిళ తెల్లవారుజామున అనుమానాస్ప ద స్థితిలో మృతిచెందినట్లు ఏఎస్ఐ అప్పారా వు తెలిపారు. గ్రామానికి చెందిన తుమరాడ శ్యామల(41)కు జన్నివలస గ్రామానికి చెంది న ఓ వ్యక్తితో వివాహం జరిగిందని, రెండేళ్ల లోపే ఇద్దరూ విడిపోయారని చెప్పారు. అప్ప టి నుంచి తారాపురంలోని కన్నవారి ఇంట్లో నివసిస్తోందని తెలిపారు. అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తితో వివాహేతర సంబంధం గతంలో ఉందని చెప్పారు. అయితే గురువా రం తెల్లవారుజామున పురుగుల మందు సేవించిన ఆనవాలు ఉన్నాయని, ఇదే కార ణంతో దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు. జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్న ట్టు కేసు నమోదు చేశామని, మృతదేహాన్ని బాడంగి సీహెచ్‌సీకి తరలించామని చెప్పారు.

# కేబుల్ వైర్ల వ్యవహారంపై మరోసారి హైకోర్టులో విచారణ..



%హైదరాబాద్:ఆగస్టు 22(సందేశం టైమ్స్)శ్రీ కృష్ణజన్మాష్టమి పర్వదినాన రామాంతపూర్ శోభాయాత్రలో జరిగిన విద్యుత్ షాక్ ఘటన అనంతరం కేబుల్ వైర్ల తొలగింపు అంశం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో.. హైకోర్టు కూడా తీవ్రంగా స్పందించింది. సర్వీస్ ప్రొవైడర్ల పునరుద్ధరణ పిటిషన్‌ను పరిశీలిస్తూ, ప్రజల ప్రాణాలు పోతున్నప్పుడు కేబుళ్ల అవసరం ఏమిటని తీవ్ర వ్యాఖ్యలు చేసింది. సామాజిక బాధ్యత లేకుండా వ్యవహరించటం శోచనీయమని, ప్రజల భద్రతకు ప్రాధాన్యత ఇవ్వాలని హితవు పలికింది. కేబుల్ వైర్ల పునరుద్ధరణకు తాత్కాలిక ఉత్తర్వులు ఇచ్చేందుకు జస్టిస్ నగేశ్ భీమపాక నేతృత్వంలోని ధర్మాసనం నిరాకరించింది. అనంతరం ప్రభుత్వ అధికారులు కేబుల్ వైర్లను కట్ చేయడంతో టెలికాం ప్రొవైడర్ భారతీ ఎయిర్‌టెల్ మరోసారి హైకోర్టు మెట్లెక్కింది. ఈ పిటిషన్‌పై శుక్రవారం రాష్ట్ర అత్యున్నత న్యాయస్థానం మరోసారి విచారణ జరపనుంది.

రామంతపూర్‌లో ఇటీవల చోటు చేసుకున్న విద్యుత్ షాక్ ఘటన అనంతరం కేబుల్ వైర్ల తొలగింపు అంశం తీవ్ర దుమారం రేపుతోంది. ఈ ఘటనలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయిన నేపథ్యంలో హైకోర్టు వైర్లు తొలగించాలని ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేసింది. దీంతో నగరంలోని టీజీఎస్‌పీడీసీఎల్ కార్యాలయం ఎదుట కేబుల్ ఆపరేటర్లు ఆందోళన చేపట్టారు. కేబుల్‌లో విద్యుత్ ప్రసారం జరగదని.. ప్రమాదానికి కేబుల్ వైర్లు కారణం కానే కాదని స్పష్టంచేశారు. వీటి తొలగింపుతో లక్షల మంది ఉపాధి కోల్పోయే ప్రమాదం ఉందని ఆందోళన వ్యక్తం చేశారు.మరో వైపు,ఈ ఘటనపై తెలంగాణ రాష్ట్ర మానవ హక్కుల కమిషన్ సుమోటోగా కేసు నమోదు చేసింది. ప్రాణనష్టం ఘటనను సీరియస్‌గా తీసుకున్న కమిషన్, బాధిత కుటుంబాలకు పరిహారంపై, ప్రమాదానికి దారితీసిన కారణాలపై నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరింది. అలాగే, విద్యుత్ శాఖను కూడా భద్రతా చర్యలపై వివరణ ఇవ్వాలని ఆదేశించింది. ఈ నెల 22వ తేదీలోపు నివేదిక సమర్పించాలని టీజీఎస్‌పీడీసీఎల్‌కు నోటీసులు జారీ చేసింది. అలాగే, కేబుల్ తొలగింపు విషయంలో హైకోర్టు కూడా స్పందించింది. సర్వీస్ ప్రొవైడర్ల పునరుద్ధరణ పిటిషన్ విచారణ సందర్భంగా ప్రజల ప్రాణాలు పోతుంటే కేబుళ్ల అవసరం ఏమిటని తీవ్ర వ్యాఖ్యలు చేసింది.

# తాను చనిపోతూ.. మరో ఏడుగురికి ప్రాణదానం



హైదరాబాద్:ఆగస్టు 22(సందేశం టైమ్స్) బ్రెయిన్‌డెడ్ కు గురైన ఓ యువకుడి అవయవ దానంతో ఏడుగురికి ప్రాణదానం చేశారు. జీవన్‌దాన్ వైద్యులు తెలిపిన వివరాల ప్రకారం రంగారెడ్డిజిల్లా జనప్రియ వెస్ట్ సిటీ, మియాపూర్‌కు చెందిన భువనగిరి కృష్ణ సుమంత్ (37) ప్రైవేట్ ఉద్యోగి. ఈనెల 18న ద్విచక్రవాహనంపై వెళుతూ బైక్‌పై నుంచి పడిపోయాడు. ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కృష్ణ సుమంత్ బ్రెయిన్‌డెడ్‌కు గురైనట్టు వైద్యులు నిర్ధారించారు.%జీవన్‌దాన్ ప్రతినిధులు అవయవ దానంపై ఆయన తండ్రి నరేందర్‌కు అవగాహన కల్పించడంతో ఆయన అందుకు అంగీకరించారు. కృష్ణ సుమంత్ శరీరం నుంచి 2 కిడ్నీలు, 2కార్నియాస్, లివర్, లంగ్, గుండె సేకరించి మరో ఏడుగురు వ్యక్తులకు అమర్చి వారికి ప్రాణదానం చేశారు.

# మారిన ప్యాసింజర్ రైళ్ల నంబర్లు



హైదరాబాద్ ,ఆగస్టు 22(సందేశం టైమ్స్)దక్షిణమధ్యరైల్వేపరిధిలోని వివిధ మార్గాల్లో నడుస్తున్న ప్యాసింజర్ రైళ్ల నంబర్లలో మార్పులు చోటుచేసుకోనున్నాయి. అలాగే, కొన్ని ప్యాసింజర్ రైళ్లకు ప్రస్తుతం ఉన్న ఐసీఎఫ్(ఇండియన్ కోచ్ ఫ్యాక్టరీ) కోచ్‌ల స్థానంలో డెమో, మెమూ కోచ్‌లను ఏర్పాటు చేయాలని రైల్వే ఉన్నతాధికారులు నిర్ణయించారు. ప్రస్తుతం 57601/57602 నంబర్లతో కాచిగూడ-వాడి మధ్య నడిచే ప్యాసింజర్ రైళ్లకు ఇకపై 67785/67786 నంబర్లను కేటాయించారు. ఈ మార్పులు ఈనెల 25నుంచి అమలుకానున్నాయి.%అలాగే, 77647/77648 నంబర్లతో కాచిగూడ- రాయచూర్ మధ్య నడిచే ప్యాసింజర్ రైళ్లకు 67787/67788 నంబర్లను కేటాయించారు. 26వ తేదీనుంచి ఈ మార్పు జరగనుంది. మరోవైపు మిర్యాలగూడ- కాచిగూడ ప్యాసింజర్ (77648)రైలు గతంలో ఉదయం 10గంటలకు చేరుకునేది. తాజాగా ఆ సమయాన్ని 10.20గంటలకు పొడిగించారు. కాచిగూడ-వాడి ప్యాసింజర్‌కు ఐసీఎఫ్ రేక్ బదులుగా మెమూ రేక్‌ను, కాచిగూడ-రాయచూర్ మధ్య తిరిగే ప్యాసింజర్‌కు డెమో రేక్ బదులుగా మెమూ రేక్‌ను వినియోగించాలని దక్షిణమధ్యరైల్వే నిర్ణయించింది.

# గోదావరి - కావేరి అనుసంధానంపై కీలక భేటీ




హైదరాబాద్, ఆగస్టు 22(సందేశం టైమ్స్) నదులు అనుసంధానంపై వివిధ రాష్ట్ర ప్రభుత్వాలు వ్యూహాత్మకంగా అడుగులు వేస్తున్నాయి. అందులో భాగంగా ఇచ్చంపల్లి రిజర్వాయర్ నుంచి గోదావరి – కావేరీ అనుసంధానం చేయడం సంప్రదింపుల కమిటీ సమావేశం కానుంది. ఆ క్రమంలో శుక్రవారం జల సౌధ కార్యాలయంలో సెంట్రల్ వాటర్ కమిషన్ (సీడబ్ల్యూసీ) చైర్మన్ అతుల్ జైన్ అధ్యక్షతన నేషనల్ ఇరిగేషన్ డెవలప్‌మెంట్ అథారిటీ సమావేశం కానుంది. ఈ సమావేశానికి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, కర్ణాటక, కేరళ, తమిళనాడు, పుదుచ్చేరి, మహారాష్ట్ర, ఒడిశా, మధ్యప్రదేశ్ రాష్ట్రాలకు చెందిన ఉన్నతాధికారులు హాజరుకానున్నారు.బొల్లాపల్లి నుంచి గోదావరి, కావేరి అనుసంధానం కోసం ఏపీ ప్రతిపాదనలు చేసిన సంగతి తెలిసిందే. అందుకు సంబంధించిన అనుమతుల కోసం కేంద్రంపై ఏపీ ప్రభుత్వం ఒత్తిడి చేస్తున్న సంగతి తెలిసిందే. అందుకు సంబంధించిన డీపీఆర్‌ను ఇప్పటికే కేంద్రానికి ప్రభుత్వం అందజేసింది. అయితే రాష్ట్ర నీటి వాటాలకు ఎటువంటి ఇబ్బందులు రాకూడదని తెలంగాణ ప్రభుత్వం కోరుతుంది. అలాంటి వేళ.. ఈ సమావేశం జరుగుతోంది.మరోవైపు ఏపీ ప్రభుత్వం గోదావరి నదీ మిగులు జలాలను రాయలసీమకు వినియోగించుకొనేందుకు బనకచర్ల ప్రాజెక్ట్‌ను తెరపైకి తీసుకు వచ్చింది. ఈ ప్రాజెక్ట్‌పై తెలంగాణ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. అంతేకాకుండా.. ఈ ప్రాజెక్ట్ పై కేంద్రానికి సైతం తెలంగాణ ప్రభుత్వం ఫిర్యాదు చేసింది. దీంతో ఢిల్లీ వేదికగా కేంద్ర జలశక్తి మంత్రి సీఆర్ పాటిల్ అధ్యక్షన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఇరు రాష్ట్రాల ముఖ్యమంత్రులు, భారీ నీటి పారుదల శాఖ మంత్రులతోపాటు ఉన్నతాధికారులు పాల్గొన్న సంగతి తెలిసిందే.ఈ తరహా వివాదాలు రాష్ట్రాల మధ్య ఉండకూడదని కేంద్రం భావిస్తోంది. అందులోభాగంగా ఈ సమావేశాన్ని ఏర్పాటు చేసింది.

# అమ్మో జ్వరం



యాదగిరిగుట్ట రూరల్):ఆగస్టు 22(సందేశం టైమ్స్) సీజనల్ వ్యాధుల కాలం వచ్చింది. ఏ ఇంటిని చూసినా జ్వరంతో బాధపడుతున్న వారే కనిపిస్తున్నారు. కాళ్లు, కీళ్ల నొప్పులు, దగ్గు, జ్వరంతో దినదినగండంగా గడుపుతున్నారు. ఇంటికి ఇద్దరు చొప్పున యాతన పడుతున్నారు. రోగులతో ఆస్పత్రులు కిటకిటలాడుతున్నాయి. యాదగిరిగుట్ట పట్టణంతోపాటు మండలవ్యాప్తంగా విష జ్వరాలు విజృంభిస్తున్నాయి. 10 రోజులుగా కురుస్తున్న వర్షాలతో వాతావరణం మారడం, సీజనల్ వ్యా?ధులు ప్రబలడంతో రోజు రోజుకూ రోగుల సంఖ్య పెరిగిపోతోంది. దగ్గు, జ్వరం, ఒళ్లు నొప్పులు, ఆకలి మందగించడంతోపాటు నీరసంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. దీంతో ప్రతీ రోజు ప్రభుత్వ, ప్రైవేట్ ఆస్పత్రుల్లో ఓపీల సంఖ్య 100 నుంచి 150 వరకు చేరుతోంది. ప్రస్తుతం పల్లెల్లో ఇంటికి ఇద్దరు చొప్పున జ్వరంతో బాధపడుతున్నారు. రోగులకు జ్వరం తగ్గకపోవడంతో వారి రక్త నమూనాలు సేకరించి వైద్య పరీక్షలు చేస్తున్నారు. నలుగురిలో ఒకరికి ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గిపోవడంతో రోగులు ఆవేదన చెందుతున్నారు.రోజు రోజుకూ జ్వరాలు వచ్చిన వారి సంఖ్య పెరిగిపోవడంతో ప్రజల్లో తీవ్ర భయాందోళన చెందుతున్నారు. వారం రోజుల నుంచి వైద్య పరీక్షలు నిర్వహిస్తే టైఫాయిడ్, ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గిపోయిన వారే ఎక్కువగా ఉన్నారు. కొంతమందికి తాత్కాలికంగా జ్వరం తగ్గుతున్నా, మరోవైపు ప్లేట్‌లెట్ల సంఖ్య తగ్గుతుండటంతో తీవ్ర కలవరం మొదలైంది. మరోవైపు డబ్బులు లేక పేదవారు మెరుగైన వైద్యంకోసం ఇబ్బందులు తప్పడంలేదు.

# నా ఇంట్లోకి రావద్దు.. తండ్రిని అడ్డగించిన కుమార్తె



హైదరాబాద్:ఆగస్టు 22(సందేశం టైమ్స్) కనిపెంచిన కుమార్తె తన తండ్రిని ఇంటిలోకి రాకుండా అడ్డుకుంది. ఈ సంఘటన ఆసిఫ్?నగర్ పోలీస్?స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. వివరాలిలా ఉన్నాయి. స్థానిక మురాద్‌నగర్‌కు చెందిన సయ్యద్ అహ్మద్‌అలీకి ముగ్గురు కుమార్తెలు. ఆస్తిని ముగ్గురికి సమానంగా పంచారు. ఆస్తి తీసుకున్న తర్వాత చిన్న కుమార్తె ఇస్రా అహ్మద్ తనను సరిగా చూసుకోవడం లేదని ఆరోపిస్తూ పేరెంట్స్ అండ్ సీనియర్ సిటిజన్స్ యాక్ట్-2007 కింద కలెక్టరేట్‌లో సయ్యద్ అహ్మద్‌అలీ కొన్ని నెలల క్రితం ఫిర్యాదు చేశారు.అలాగే హైకోర్టులో కూడా పిటిషన్ దాఖలు చేశారు. దీంతో 2023లో అప్పటి కలెక్టర్ అనుదీప్ ఆదేశాలు జారీ చేస్తూ అహ్మద్‌అలీకి ఆశ్రయం కల్పించాలని కుమార్తెకు సూచించారు. అయినప్పటికీ ఆమె తన తండ్రిని రానీయకపోవడంతో అహ్మద్‌అలీ బుధవారం కలెక్టర్ హరిచందనను కలిసి తన గోడును వినిపించుకున్నాడు. దీంతో కుమార్తె ఉన్న ఇంటిని ఇల్లు ఖాళీ చేసి సయ్యద్ అహ్మద్‌కు అప్పగించాలంటూ స్థానిక తహసీల్దార్ జ్యోతికి ఆమె ఆదేశాలు జారీ చేశారు.మూడు గంటల పాటు హైడ్రామా..! మధ్యాహ్నం బాధితుడితో కలిసి తహసీల్దార్ జ్యోతి మురాద్‌నగర్‌లోని అపార్ట్‌మెంట్‌కు వెళ్లారు.

# ఆటో డ్రైవర్లకు రూ.25 వేలు అందించాలి



పాలకొండ,ఆగస్టు 22(సందేశం టైమ్స్)) స్త్రీశక్తి పథకంతో నష్టపోతున్న ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం వాహనమిత్ర పథకం కింద రూ.25 వేలు అందించి ఆదుకోవా లని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దావాల రమణారావు, నాయకులు ఎం.తిరుపతి రావు కోరారు. పాలకొండలో ఆటో, క్యాబ్ డ్రైవర్లు ర్యాలీ నిర్వహించారు. ఈసందర్భంగా సబ్ కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లా డుతూ యువగళం పాదయాత్రలో నారా లోకేష్ రవాణా రంగ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ఏర్పాటు చేస్తామని హామీఇచ్చారని, అధికారంలోకి వచ్చి 14 నెలలైనా హామీ ఇంతవరకు అమలుకు నోచుకోలేదని ఆరోపించారు. కాద రాము అధ్యక్షతన జరిగిన నిరసనలో ఆటో, ర్యాలీ, క్యాబ్ డ్రైవర్లు, యూనియన్ ప్రతినిధులు పి.శేఖర్, మహేష్, దురాగరావు పాల్గొన్నారు.

# ఆరు నెలలకే పుట్టిన శిశువుకు ప్రాణం పోసి..



హైదరాబాద్ సిటీ/హైటెక్ సిటీ, ఆగస్టు 22(సందేశం టైమ్స్)ఆరు నెలలు కూడా నిండకుండానే భూమ్మీద పడ్డ శిశువు బతుకుతాదా? తనకు తోడుగా ఇద్దరితో తల్లి పొత్తిళ్లలో ఉండాల్సిన స్థితిలో వారిని కోల్పోయి.. తానొక్కడే నెలలు నిండకుండానే అరకిలో బరువుతో పుట్టిన ఆ శిశువుకు హైటెక్‌సిటీలోని మెడికవర్ ఉమెన్ చైల్డ్ ఆస్పత్రి వైద్యుల కృషితో ఊపిరి నిలిచింది. మూడు నెలల పాటు ప్రత్యేక వైద్యంతో 2కిలోల బరువు చేరి పూర్తిగా కోలుకున్నాడు. ఇంత తక్కువ సమయంలో పుట్టిన శిశువులు బతకడం ప్రపంచంలోనే అత్యంత అరుదు అని.. ఇది భారతీయ నియోనాటల్ ఆరోగ్య సంరక్షణలో చరిత్రాత్మక విజయమని ఆస్పత్రి వైద్యులు పేర్కొన్నారు. సూడాన్‌కు చెందిన ఇన్సాఫ్ అనే వ్యక్తి భార్య షాకీర్ ఐవీఎఫ్ పద్ధతిలో గర్భం దాల్చింది. మూడు పిండాలు ప్రాణం పోసుకున్నాయి. ఒక పిండం అభివృద్ధి చెందకపోవడంతో తొలగించారు.గత ఏప్రిల్ 18న 23వారాలకే కవలలు జన్మించారు. ఒక శిశువు పుట్టిన తొమ్మిదో రోజున చనిపోయాడు. కేవలం 565 గ్రాములతో పుట్టిన మూడో శిశువునైనా కాపాడేందుకు నియోనాటల్ ఇంటెన్సివ్ కేర్ యూనిట్ (ఎన్ఐసీయూ)కు తరలించి చికిత్స మొదలుపెట్టారు. 115 రోజుల పాటు చికిత్స చేశారు. గుండె, మెదడు, రెటీనా అభివృద్ధిని నిరంతరం పర్యవేక్షించారు. పేటెంట్ డక్టస్ ఆర్టెరియోసస్ అనే గుండె సంబంధిత సమస్యకు మందులతో చికిత్స అందించారు. ఆగస్టు 11నాటికి రెండు కిలోల బరువుతో, స్థిరమైన ఆరోగ్యంతో ఉన్న శిశువును డిశ్చార్జి చేసినట్టు చీఫ్ నియోనాటాలజిస్టు డాక్టర్ రవీందర్‌రెడ్డి చెప్పారు. శిశువు చికిత్సలో వైద్యులు రాధిక, సవిత, వంశీరెడ్డి, ప్రశాంతి కీలకపాత్ర పోషించారు.




# క్రీడావార్తలు




## టీమిండియాకు గ్రీన్‌సిగ్నల్




న్యూఢిల్లీ: భారత్-పాకిస్థాన్ క్రికెట్ జట్ల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు ఎట్టి పరిస్థితుల్లోనూ జరగవని కేంద్ర ప్రభుత్వం మరోసారి స్పష్టం చేసింది. అయితే వచ్చే నెల 9 నుంచి జరిగే ఆసియాకప్‌లో పాల్గొనకుండా భారత జట్టును అడ్డుకోలేమని తెలిపింది. దీంతో సెప్టెంబరు 14న దుబాయ్‌లో జరిగే దాయాదుల పోరుకు అడ్డంకి తొలగినట్టయింది. ఈ టోర్నీలో భారత్-పాక్ మూడు సార్లు తలపడే అవకాశం ఉంది. ఇటీవలే పార్లమెంట్‌లో సరికొత్త జాతీయ క్రీడా బిల్లు ఆమోదం పొందిన విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో ఏ క్రీడలోనైనా ఇకపై భారత్‌కు చెందిన అథ్లెట్లు పాక్‌లో.. పాక్ ఆటగాళ్లు భారత్‌లోగానీ పర్యటించడం కుదరదని తేల్చింది. అంతేకాకుండా ఈ రెండు దేశాల జట్ల ద్వైపాక్షిక సిరీస్‌లు తటస్థ వేదికలపైనా జరగబోవని స్పష్టం చేసింది. అయితే ఒలింపిక్ చార్టర్‌ను అనుసరించి ఐసీసీ వరల్డ్‌కప్, ఆసియాకప్‌లాంటి మెగా టోర్నీల్లో పాక్‌తో తలపడేందుకు ఎలాంటి అభ్యంతరమూ ఉండదని క్రీడాశాఖ పేర్కొంది. వీటికి పాకిస్థాన్ ఆతిథ్యమిస్తే మాత్రం జోక్యం చేసుకోవాల్సి ఉంటుందని చెప్పింది. మరోవైపు భవిష్యత్‌లో ఇరు దేశాల మధ్య సంబంధాలు మెరుగైతే ఈ నిర్ణయంలో మార్పు ఉంటుందా? అనే ప్రశ్నకు సమాధానంగా.. ప్రస్తుతానికైతే అలాంటి ఆలోచన లేవని క్రీడా శాఖ వర్గాలు తెలిపాయి.దేశవ్యాప్తంగా క్రీడా ఉత్సవాలు: ఈనెల 29న జరిగే జాతీయ క్రీడా దినోత్సవాన్ని దేశవ్యాప్తంగా ఘనంగా జరిపేందుకు కేంద్ర నిర్ణయించింది. హాకీ దిగ్గజం మేజర్ ధ్యాన్‌చంద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా ఈ వేడుకలు నిర్వహిస్తుంటారు. అయితే దేశంలో క్రీడా సంస్కృతిని చాటేందుకు ప్రతీ గ్రామం, జిల్లా, పాఠశాలలు, రెసిడెన్షియల్ స్కూళ్లు, యూనివర్సిటీల్లో ఆటల పోటీలు, ఫిట్‌నెస్ కార్యక్రమాలను నిర్వహిస్తామని క్రీడా మంత్రి మన్‌సుఖ్ మాండవీయ తెలిపారు.వచ్చే నెల చివరి వారంలో బీసీసీఐ ఎన్నికలు జరుగనున్నాయి. అయితే వాటిని నూతన జాతీయ క్రీడా చట్టం ప్రకారమే జరపాలని క్రీడా శాఖ భావిస్తోంది. కానీ ఆ సమయానికి కొత్త చట్టం నియమ నిబంధనలు కార్యరూపం దాల్చాల్సి ఉంటుంది. లేని పక్షంలో సుప్రీం కోర్టు నియమిత జస్టిస్ లోధా కమిటీ మార్గదర్శకాలను అనుసరించే జరిగే అవకాశం ఉంది. దీని ప్రకారం బోర్డు అధ్యక్షుడి గరిష్ట వయస్సు 70 ఏళ్ల లోపే ఉండాలి. కానీ జాతీయ క్రీడా చట్టం ప్రకారం 75 ఏళ్లున్నా పోటీ చేసేందుకు అవకాశం ఉంది. ప్రస్తుత అధ్యక్షుడు రోజర్ బిన్నీ వయస్సు 70 దాటినప్పటికీ.. అతడు తాత్కాలిక చీఫ్‌గా కొనసాగుతున్నాడు.

## ఒక్కరోజే 4 స్వర్ణాలు



షిమ్‌కెంట్ (కజకిస్థాన్): ఆసియా చాంపియన్‌షిప్సలో భారత షూటర్లు గురువారంనాటి పోటీలలో ఐదు స్వర్ణాలకు గాను 4 పసిడి పతకాలు కొల్లగొట్టారు. దాంతో మొత్తం 26 పతకాలతో (14-6-6) పట్టికలో భారత్ టాప్‌లో ఉంది. మహిళల జూ. స్కీట్ విభాగంలో మాన్సీ రఘువంశీ స్వర్ణం నెగ్గగా, యశస్వీ రాథోడ్ కాంస్యం గెలుపొందిందింది. పురుషుల 10 మీ. ఎయిర్ రైఫిల్ టీమ్ పసిడి పతకం దక్కించుకుంది. జూ. పురుషుల 10 మీ. ఎయిర్ రైఫిల్‌లో అభినవ్ షా స్వర్ణంతో మెరిశాడు. జూ.పురుషుల 10 మీ.ఎయిర్ రైఫిల్ టీమ్ విభాగంలో వరల్డ్, ఆసియా రికార్డు స్కోరుతో పసిడి చేజిక్కించుకుంది. జూ.పురుషుల స్కీట్ టీమ్ విభాగంలోనూ భారత్ స్వర్ణం అందుకుంది.

## ఆటగాళ్లకు అగ్నిపరీక్ష బ్రాంకో టెస్ట్




న్యూఢిల్లీ: ఆటగాళ్ల ఫిట్‌నెస్ సమస్య టీమిండియాను వెంటాడుతోంది. ఎవరు ఎంత ఫిట్‌గా ఉన్నారో కచ్చితంగా తెలుసుకోలేకపో తున్నారు. కొందరైతే పెయిన్‌కిల్లర్లు తీసుకొని మ్యాచ్‌లో బరిలోకి దిగుతున్నారని వార్తలు కూడా వచ్చాయి. తాజా ఇంగ్లండ్ టూర్‌ని గమనిస్తే..మనోళ్ల ఫిట్‌నెస్ ఎంత తక్కువ స్థాయిలో ఉందో అందరికీ తెలిసిందే. దీనికి బుమ్రానే ఉదాహరణ. ఈ నేపథ్యంలో భారత జట్టు ఫిట్‌నెస్ విషయంలో బీసీసీఐ సరికొత్త ప్రమాణాలు నెలకొల్పాలనుకొంటోం ది. ఇందులో భాగంగా రగ్బీ ఆటగాళ్లను పరీక్షించే బ్రాంకో టెస్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. టీమిండియా కొత్త ఫిట్‌నెస్, కండీషనింగ్ కోచ్ అడ్రియన్ లే రూ ఈ టెస్ట్‌ను ప్రవేశపెట్టగా..చీఫ్‌కోచ్ గౌతమ్ గంభీర్ దానికి మద్దతు ప్రకటించాడు. తాజాగా జరిగే ఫిట్‌నెస్ టెస్ట్‌లో యో-యో టెస్ట్‌తోపాటు బ్రాంకో టెస్ట్ కూడా పాస్ కావాలి. దీంతోపాటు 2 కిలోమీటర్ల టైమ్ ట్రయల్‌ను అధిగమించాలి. ప్లేయర్ల సత్తువ, వేగంతోపాటు కార్డియో వాస్క్యులర్ కండిషన్‌ను కొలిచేందుకు రూపొందించిన తీవ్రమైన రన్నింగ్ డ్రిల్ ఇది. ఆటగాళ్ల శరీరానికి, మైండ్‌కు సవాళ్లు విసురుతుంది. క్రికెటర్ ఫిట్‌నెసలోని సూక్ష్మమైన లోపాలు కూడా ఈ టెస్ట్‌లో బయటపడతాయి. బ్రాంకో టెస్ట్‌లో 20, 40, 60 మీటర్ల షటిల్స్ ఉంటాయి. ప్రతి దూరాన్ని ఐదు సెట్లపాటు విరామం తీసుకోకుండా పూర్తి చేయాలి. అంటే ఒక్కోటి ఐదుసార్ల చొప్పున మొత్తం 15 సార్లు... 1200 మీటర్ల దూరాన్ని ఆగకుండా పరిగెత్తాలి. దాన్ని ఆరు నిమిషాల్లోనే పూర్తి చేయాలి. కాగా రెండు కిలోమీటర్ల టైమ్ ట్రయల్‌ను బీసీసీఐ కొనసాగించనుంది.

## సలీమాకే పగ్గాలు



న్యూఢిల్లీ: ఆసియా కప్ హాకీ టోర్నమెంట్‌లో పాల్గొనే భారత మహిళల జట్టును గురువారం ప్రకటించారు. 20 మంది సభ్యుల జట్టుకు ప్రస్తుత సారథి, మిడ్‌ఫీల్డర్ సలీమా టేటెనే కెప్టెన్‌గా ఎంపిక చేశారు. ఈ టోర్నీ వచ్చేనెల 5 నుంచి 14 వరకు చైనాలో జరగనుంది.

## ఎరాని జోడీ వన్స్‌మోర్



న్యూయార్క్: డిఫెండింగ్ చాంప్ సారా ఎరాని జోడీ పునర్ వ్యవస్థీకరించిన యూఎస్ ఓపెన్ మిక్స్‌డ్ డబుల్స్ టైటిల్‌ను నిలబెట్టుకొంది. గురువారం జరిగిన ఫైనల్లో ఇటలీ జంట ఎరాని-ఆండ్రియా వవస్సోరి జోడీ 6-3, 5-7, 10-6తో మూడో సీడ్ ఇగా స్వియటెక్-కాస్పర్ రూడ్ జంటపై గెలిచింది. తుది పోరును మాత్రం రెగ్యులర్ ఫార్మాట్‌లో నిర్వహించారు. సింగిల్స్ స్టార్లతో డ్రాను నింపేసినా అంతిమంగా డబుల్స్ స్పెషలిస్టలకే టైటిల్ దక్కింది. అంతకుముందు జరిగిన సెమీసలో ఎరాని-వవస్సోరి జంట 4-2, 4-2తో డేనియల్ కొలిన్స్-క్రిస్టియన్ హ్యారిసన్‌ను చిత్తు చేసింది. మరో మ్యాచ్‌లో స్వియటెక్-రూడ్ ద్వయం 3-5, 5-3, 10-8తో టాప్ సీడ్ జెస్సికా పెగులా-జేక్ డ్రేపర్‌పై పోరాడి నెగ్గింది.

## శ్రేయస్, జైస్వాల్ పాకిస్థాన్‌లో ఉండుంటే..
## పాక్ మాజీ క్రికెటర్ సంచలన వ్యాఖ్యలు..




వచ్చే నెలలో దుబాయ్ వేదికగా జరగబోయే ఆసియా కప్-2025 కోసం అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ టీమిండియా జట్టు సభ్యులను ప్రకటించింది. మొత్తం 15 మంది సభ్యులతో కూడిన జట్టును సెలక్షన్ కమిటీ ప్రకటించింది. అయితే ఆ జట్టులో శ్రేయస్ అయ్యర్ యశస్వి జైస్వాల్ వంటి ప్రతిభావంతులకు స్థానం లభించకపోవడం చాలా మందికి ఆశ్చర్యం కలిగిస్తోంది. వీరిని ఎంపిక చేయకపోవడంపై మన దేశంలోనే కాదు.. పాకిస్థాన్ లో కూడా చర్చ జరుగుతోంది.పాకిస్థాన్ మాజీ క్రికెటర్ కమ్రాన్ అక్మల్ నిర్వహిస్తున్న గేమ్ టైమ్ అనే టాక్ షోకు మరో మాజీ క్రికెటర్ బసిత్ అలీ తాజాగా హాజరయ్యాడు. ఈ కార్యక్రమంలో టీమిండియా ఆసియా కప్-2025 జట్టుపై అలీ విమర్శలు కురిపించాడు. 'శ్రేయస్ అయ్యర్, యశస్వి జైస్వాల్, మహ్మద్ సిరాజ్, మహ్మద్ షమీ వంటి ఆటగాళు పాకిస్థాన్‌లో ఉండుంటే వారికి ఏ కేటగిరీ సెంట్రల్ కాంట్రాక్టులు లభించి ఉండేవి. వీరిని ఎంపికచేయకపోవడం ఆశ్చర్యం కలిగిస్తోంది. ముఖ్యంగా శ్రేయస్ అయ్యర్‌ను విస్మరించడం చాలా అన్యాయం' అని బసిత్ అలీ వ్యాఖ్యానించాడు.శ్రేయస్ అయ్యర్‌ను ఆసియా కప్-2025 జట్టుకు ఎంపిక చేయకపోవడంపై సెలక్షన్ కమిటీ చీఫ్ అజిత్ అగార్కర్ స్పందించాడు. '

## మహిళా బాక్సర్లకు లింగత్వ పరీక్షలు తప్పనిసరి



లాస్‌ఏంజిల్స్: బాక్సింగ్‌లో లింగత్వ వివాదం ఏళ్లుగా నెలకొంది. పారిస్ ఒలింపిక్స్‌లో స్వర్ణం నెగ్గిన అల్జీరియా బాక్సర్ ఇమానె ఖెలిఫ్ మహిళ కాదనే ఆరోపణలు వెల్లువెత్తాయి. ఇలాంటి వాటికి చెక్ చెప్పేందుకు 'వరల్డ్ బాక్సింగ్' నడుం కట్టింది. వచ్చే నెలలో జరిగే వరల్డ్ చాంపియన్‌షిప్సలో బరిలోకి దిగేందుకు మహిళా బాక్సర్లు తప్పని సరిగా లింగత్వ పరీక్షలు చేయించుకోవాలని ఆదేశించింది. పాలిమెరైజ్ చైన్ రియాక్షన్ లేదా దీనికి సమమైన జెనెటిక్ స్క్రీనింగ్ టెస్ట్ ద్వారా జన్మతహ లింగత్వాన్ని నిర్ధారించుకోవాలని తెలిపింది.

# బిజినెస్



## కోఆపరేటివ్ బ్యాంకులకూ పూర్తిస్థాయి ఆధార్ ఆథెంటికేషన్ సేవలు.. యూఐడీఏఐ నిర్ణయం



ఇంటర్నెట్ డెస్క్: గ్రామీణ ప్రాంతల వారికి బ్యాకింగ్ సేవలు మరింత చేరువ చేసేందుకు యూనీక్ అథారిటీ ఐడెంటిఫికేషన్ ఆఫ్ ఇండియా (యూఐడీఏఐ) కీలక నిర్ణయం తీసుకుంది. కస్టమర్ల ఐడీ ధ్రువీకరణకు వినియోగించే ఆధార్ ఆథెంటికేషన్ సేవలను పూర్తిస్థాయిలో రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంకులకూ అనుమతించేలా కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. ఈ మేరకు ఎలక్ట్రానిక్స్, ఐటీ మంత్రిత్వ శాఖ ఓ ప్రకటనలో తెలిపింది. సహకార మంత్రిత్వ శాఖ, నాబార్డ్, ఎన్‌పీసీఐ, కోఆపరేటివ్ బ్యాంక్స్‌తో చర్చల అనంతరం ఈ కొత్త మార్గదర్శకాలు జారీ చేసింది. దీంతో, దేశంలోని 34 రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంకులు, 352 జిల్లా కోఆపరేటివ్ బ్యాంకులు పూర్తిస్థాయిలో ఆధార్ ఆథెంటికేషన్ సేవల పరిధిలోకి వచ్చినట్టైంది.%కొత్త విధానంలో భాగంగా రాష్ట్ర స్థాయి కోఆపరేటివ్ బ్యాంకులను ఆథెంటికేషన్ యూజర్ ఏజెన్సీలుగా, ఈకేవైసీ యూజర్ ఏజెన్సీలుగా యూఐడీఏఐ వద్ద రిజిస్టర్ చేస్తారు. ఇక జిల్లా స్థాయి కోఆపరేటివ్ బ్యాంకులు తమ రాష్ట్రస్థాయి సహకార బ్యాంకుల ద్వారా ఆధార్ ఆథెంటికేషన్ సేవలను పొందొచ్చు. ఫలితంగా, జిల్లా సహకార బ్యాంకులు ప్రత్యేకంగా ఐటీ మౌలిక వసతులు ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఉండదు. దీంతో, నిర్వహణ ఖర్చులు తగ్గి, కార్యకలాపాలు మరింత సరళతరం అవుతాయి.తాజా విధానంలో కోఆపరేటివ్ బ్యాంకులు ఆధార్ ఆథెంటికేషన్ సేవల సాయంతో మరింత సులువుగా కొత్త కస్టమర్లను చేర్చుకోగలుగుతాయి. బయోమెట్రిక్ ఈకేవైసీ, ఫేస్ రికగ్నిషన్ వంటివి అందుబాటులోకి రావడంతో బ్యాంకు ఖాతాలు తెరవడం గ్రామీణులకు మరింత సులభం అవుతుంది. సబ్సిడీలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు దేశ ప్రజలందరికీ చేరుతాయి. ఆధార్ సాయంతో ఈ చెల్లింపులు నేరుగా వారి కోఆపరేటివ్ బ్యాంకు అకౌంట్‌లలోకి బదిలీ అవుతాయని నిపుణులు చెబుతున్నారు. కొత్త విధానం వల్ల కోఆపరేటివ్ బ్యాంకులు తమ ఆధార్ ఆధారిత చెల్లింపుల వ్యవస్థలను మరింతగా విస్తరించే అవకాశం ఉందని కూడా చెబుతున్నారు.

## నేడు బంగారం, వెండి ధరలు ఎలా ఉన్నాయంటే..




%ఇంటర్నెట్ డెస్క్: భారతీయులకు బంగారం కేవలం పెట్టుబడి సాధనంగానే కాకుండా సాంస్కృతిక పరమైన ప్రాముఖ్యత కూడా ఉంది. అందుకే బంగారం ధరలపై నిత్యం ఓ కన్నేసి ఉంచాలి. ధరల హెచ్చుతగ్గులను బట్టి వేగంగా నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందో. ఇక కొన్ని రోజులుగా దేశంలో బంగారం ధరలు తగ్గుతున్న విషయం తెలిసిందే. గుడ్ రిటర్న్స్ వెబ్‌సైట్ ప్రకారం, ప్రస్తుతం దేశంలో 10 గ్రాముల 24 క్యారెట్ బంగారం ధర స్వల్పంగా తగ్గి రూ. 1,00,760కు చేరుకుంది. 22 క్యారెట్ 10 గ్రాముల బంగారం ధర రూ92,310గా ఉంది. కిలో వెండి ధర రూ. 1,16,100గా ఉంది. 10 గ్రాముల ప్లాటినం ధర రూ. 37,330

## ఇండియాలోకి ఓపెన్ ఏఐ.. త్వరలో కొత్త యూనిట్ ప్రారంభం..!



%ప్రపంచ ప్రసిద్ధ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సంస్థ ఓపెన్‌ఏఐ త్వరలోనే భారతదేశంలో తన కార్యకలాపాలను విస్తరించేందుకు సిద్ధమవుతోంది. తాజా సమాచారం ప్రకారం, ఈ ఏడాది చివర్లో దేశ రాజధాని న్యూఢిల్లీలో తన తొలి కార్యాలయం ప్రారంభించే దిశగా ప్రయత్నాలు చేస్తోంది. భారత మార్కెట్లో చాట్‌జీపీటీ వినియోగం భారీగా పెరగడం ఈ నిర్ణయానికి ప్రధాన కారణమని తెలుస్తోంది. ఈ విషయాన్ని ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ స్వయంగా ప్రకటించారుచాట్‌జీపీటీ మాతృసంస్థ ఓపెన్‌ఏఐ ఓపెన్‌ఏఐ సీఈఓ శామ్ ఆల్ట్‌మన్ మాట్లాడుతూ, 'భారత్ ఒక గ్లోబల్ ఏఐ లీడర్‌గా ఎదిగేందుకు అవసరమైన ప్రతిభ, మద్దతు, మౌలిక సదుపాయాలన్నీ కలిగి ఉంది. ఇండియా ఏఐ మిషన్ ద్వారా ప్రభుత్వం అందిస్తున్న సహకారం అభినందనీయమైనది' అని తెలిపారు. భారత్‌లో కార్యాలయం ప్రారంభించడం తమ స్థానిక సేవలను బలోపేతం చేయడంలో తొలి అడుగు అవుతుందని అన్నారు. అయితే, ఈ విషయంపై భారత ప్రభుత్వం అధికారికంగా స్పందించాల్సి ఉ ంది.ఓపెన్‌ఏఐ ఇప్పటికే ఇండియా ఏఐ మిషన్ భాగస్వామిగా పని చేయడానికి అంగీకరించింది. ఈ ప్రాజెక్ట్‌లో భాగంగా ప్రభుత్వ అవసరాల కోసం ప్రత్యేక ఏఐ వ్యవస్థలను అభివృద్ధి చేస్తుంది. భారత వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుతోంది. గణాంకాల ప్రకారం, అమెరికా తర్వాత ఇండియా చాట్‌జీపీటీకి రెండవ అతిపెద్ద మార్కెట్‌గా కొనసాగుతోంది. వీక్లీ యాక్టివ్ యూజర్ల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే నాలుగు రెట్లు పెరిగినట్లు సంస్థ పేర్కొంది. అంతేగాక, చాట్‌జీపీటీ ప్లాట్ ఫాంను ఇండియాలో అత్యధికంగా విద్యార్థులు, డెవలపర్లే వినియోగిస్తున్నారు.ఇప్పటికే ఓపెన్‌ఏఐ, భారత వినియోగదారుల కోసం 'చాట్‌జీపీటీ గో' పేరుతో ప్రత్యేక సబ్‌స్క్రిప్షన్ సేవలను ప్రకటించింది. రూ. 399 ధరతో అందుబాటులో ఉండే ఈ ప్లాన్‌లో మెసేజ్‌లు, ఫైల్ అప్‌లోడ్లు, ఇమేజ్ క్రియేట్ వంటి ఫీచర్లను విస్తృత స్థాయిలో వినియోగించుకునే అవకాశం కల్పించనుంది. అంతేకాదు, ఇండిక్ లాంగ్వేజ్ మద్దతుతో పాటు యూపీఐ పేమెంట్స్‌ను కూడా ఇందులో అందుబాటులోకి తీసుకొచ్చినట్లు కూడా ప్రకటించింది.

## కార్వీ ఇన్వెస్టర్ల క్లెయిమ్‌లకు డిసెంబరు వరకు గడువు




ముంబై: కార్వీ స్టాక్ బ్రోకింగ్ లిమిటెడ్ (కేఎసబీఎల్) చేతుల్లో మోసపోయిన ఇన్వెస్టర్లు తమ సొమ్మును క్లెయిమ్ చేసుకునేందుకు గడువును డిసెంబరు 31 వరకు పొడిగిస్తున్నట్లు మార్కెట్ల నియంత్రణ మండలి సెబీ గురువారం తెలిపింది. గతంలో ప్రకటించిన గడువు ఈ జూన్ 2 తోనే ముగిసింది. 2020 నవంబరు 23న నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ కార్వీని డిఫాల్టర్‌గా ప్రకటించింది. సొమ్ము క్లెయిమ్ చేసుకునేందుకు ఇన్వెస్టర్లు 1800 266 0050 టోల్‌ఫ్రీ నంబరుకు కాల్ చేయడం లేదా ఛీఝజ్ఝరజ్జూజీటఛి ఫ్ష?ట్ఛ.ఛిచి.జ్ట్న? కు మెయిల్ చేయడం ద్వారా ఎన్ఎసఈని సంప్రదించవచ్చని పేర్కొంది. ఇన్వెస్టర్ల నిధులను దుర్వినియోగం చేసినందుకు గాను కేఎసబీఎల్ చైర్మన్, ఎండీ పార్థసారథిని సెక్యూరిటీస్ మార్కెట్ నుంచి 7 ఏళ్ల పాటు నిషేధించడంతో పాటు ఆయనపై రూ. 21 కోట్ల జరిమానా విధిస్తూ సెబీ 2023 ఏప్రిల్‌లో ఆదేశాలు జారీ చేసింది.

## బిఎఫ్ఎస్ఐ లో కొలువుల జోరు




ముంబై: ప్రస్తుతం ఐటీ రంగం అంత ఆకర్షణీయంగా లేకపోయినా బ్యాంకింగ్, ఆర్థిక సేవలు, బీమా (బీఎఫఎసఐ) కంపెనీల్లో మాత్రం నియామకాలు జోరందుకున్నాయి. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలలతో పోలిస్తే ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో ఈ కంపెనీల నియామకాలు 27 శాతం పెరిగాయి. గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ ఆర్థిక సంవత్సరంలో ఈ కంపెనీల్లో నియామకాలు 8.7 శాతం పెరగనున్నాయని నియామకాల సేవలందించే అడెకో ఇండియా గురువారం విడుదల చేసిన ఒక నివేదికలో ఈ విషయం వెల్లడించింది. 2030 నాటికి ఈ కంపెనీల్లో నియామకాలు 10 శాతం చొప్పున పెరిగి కొత్తగా 2.5 లక్షల మందికి పర్మినెంట్ ఉద్యోగాలు కల్పిస్తాయని పేర్కొంది.మెట్రో నగరాలతో పోలిస్తే ద్వితీయ, తృతీయ శ్రేణి నగరాల్లోనే ఎక్కువ కొలువులుడిజిటల్, కంప్లయెన్స్ విధుల్లో అధికంగా ఉద్యోగాలుస్థానిక భాషల్లో ప్రావీణ్యత, క్షేత్రస్థాయి అమ్మకాల్లో అనుభవం ఉన్న వారికి 15 శాతం వరకు అదనపు జీతాలుసంప్రదాయ ఆస్తుల నుంచి మార్కెట్ ఆధారిత యూలిప్స్, మ్యూచు వల్ ఫండ్స్, పెన్షన్ ఫండ్ల వైపు మళ్లుతున్న మదుపరులు రిలేషన్‌షిప ఎగ్జిక్యూటివ్‌లు, డిజిటల్ ప్రొడక్ట్ మేనేజర్లు, క్రెడిట్ రిస్క్ అనలిస్టులకు పెరుగుతున్న గిరాకీ ఫైనాన్షియల్ ప్లాన్లు, ఇన్వెస్ట్‌మెంట్ అడ్వైజర్లు, క్లెయిమ్స్ ఆటోమేషన్ స్పెషలిస్టుల కోసం చూస్తున్న వెల్త్, ఇన్సూరెన్స్ కంపెనీలు నైపుణ్యాల అభివృద్ధితో బీమా కంపెనీల్లో 30 శాతం పెరిగిన క్లెయిమ్స్ సెటిల్‌మెంట్

## ప్రీ ఐపీఓ ట్రేడింగ్ ప్లాట్‌ఫామ్




ముంబై: కంపెనీల పబ్లిక్ ఇష్యూ (ఐపీఓ) ప్రక్రియల్లో అనధికారిక లేదా అనియంత్రిత (గ్రే మార్కెట్) కార్యకలాపాలకు చెక్ పెట్టేందుకు క్యాపిటల్ మార్కెట్ నియంత్రణ మండలి సెబీ కీలక నిర్ణయం తీసుకుంది. ప్రీ-ఐపీఓ షేర్ ట్రేడింగ్ కోసం నియంత్రిత ప్లాట్‌ఫామ్‌ను ప్రవేశపెట్టే ఆలోచనలో ఉన్నట్లు సెబీ చైర్మన్ తుహిన్ కాంత పాండే సంకేతాలిచ్చారు. ఫిక్కీ ఆధ్వర్యంలో గురువారం జరిగిన ఓ కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా ఆయన ఈ విషయాన్ని వెల్లడించారు. ఐపీఓ షేర్ల కేటాయింపు, లిస్టింగ్‌కు మధ్య మూడు రోజుల సమయంలో నియంత్రిత వాతావరణంలో కంపెనీ షేర్లలో ట్రేడింగ్ నెరిపేందుకు ఈ కొత్త ప్లాట్‌ఫామ్ వీలు కల్పించనుంది. ప్రస్తుతం ఈ మూడు రోజుల సమయంలో జరిగే గ్రే మార్కెట్ లావాదేవీలను కొత్త వేదిక భర్తీ చేయనుంది. "ఏదైనా కంపెనీ స్టాక్ మార్కెట్లో షేర్లను నమోదు చేసే ముందు వెల్లడించిన సమాచారం ఆ కంపెనీలో పెట్టుబడులపై నిర్ణయం తీసుకునేందుకు సరిపోదు. క్యాపిటల్ మార్కెట్‌ను మరింత విస్తృతం చేయడంతోపాటు ఇన్వెస్టర్ల ప్రయోజనాలను రక్షించేందుకు ప్రీ- ఐపీఓ షేర్ ట్రేడింగ్‌కు నియంత్రిత వేదికను పైలట్ పద్ధతిన ప్రవేశపెట్టాలనుకుంటున్నాం. ప్రీ-ఐపీఓ కంపెనీలు నిర్దేశిత సమాచారం వెల్లడించడం ద్వారా ఈ ప్లాట్‌ఫామ్‌లో షేర్ల ట్రేడింగ్ అవకాశాన్ని ఎంచుకోవచ్చు"ని పాండే అన్నారు. ఈ ప్లాట్‌ఫామ్ అందుబాటులోకి వస్తే అనియంత్రిత వేదికలపై అన్ లిస్టెడ్ షేర్ల ట్రేడింగ్‌కు అడ్డుకట్ట పడనుందన్నారు.

TGTEL/25/A0348 TITLE: Sandhesham Times 3-82,Ananthagiri, Singavaram, SURYAPET, Telangana,508 206 Gmail : sandeshamtimes@gmail.com Website:https://sandeshamtimes.com Publisher Press (Name & Address) SUNDAY PRINTING PRESS 3-4297,SARASWATHI COMPLEX, SVN COLONY, GUNTUR, ANDHRA PRADHESH-522 006